మా అక్షరాలు - నిజాల నిప్పుకణికలు

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి : 5 పేజీలు - 8
సంచిక : 102 వెల - రూ 5:00

Email: prajamantalu@gmail.com www.prajamantalu.com ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnag Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yad



# ఉద్యోగాల కోసం కొట్లాడి.. వాయిదా వేయమంటారా!

## ఇంజినీరింగ్ కాలేజీలకు ఫీజురియెంబర్స్‌మెంట్ చెల్లిస్తాం..

- గ్రూప్స్ పరీక్ష వాయిదాతో విద్యార్థులకే నష్టం
- ఇదంతా కొన్ని రాజకీయ పార్టీలు ఆడిస్తున్న డ్రామా
- ఇకనుంచి ఏటా జాబ్ క్యాలెంటర్ ప్రకటిస్తాం
- ఇంజనీరింగ్ కాలేజీలు నైపుణ్యాలపై దృష్టి సారించాలి
- త్వరలోనే స్కిల్‌వర్సిటీ ఏర్పాటు చేయబోతున్నాం
- గత పాలకుల కృషితో ఐటి,ఫార్మా రంగంలో నంబర్‌వన్ స్థానం
- జేఎన్‌టీయూలో క్వాలిటీ ఇంజనీరింగ్ సదస్సులో సిఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్, (ప్రజా మంటలు): పదేళ్ల ఉద్యోగాల కోసం కొట్లాడిన యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తే.. రాజకీయ శక్తులు, కొన్ని కోచింగ్ సెంటర్ల నిర్వాహకులు ఇప్పుడు పరీక్షల వాయిదా కోసం రెచ్చగొడుతున్నాయని సిఎం రేవంత్ రెడ్డి ఘాటు విమర్శలు చేశారు. ఈ క్రమంలో కొందరు ఆమరణ దీక్షలు చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. పరీక్షలు వాయిదా వేస్తే విద్యార్థులకే తీవ్ర నష్టం జరుగుతుందని వివరించారు. గ్రూప్ వన్‌లో వన ఈస్ట్ వంద చేయాలన్న డిమాండ్‌ను అంగీకరించడానికి అభ్యంతరం లేదని, కానీ ఈ ప్రక్రియ చేపట్టగానే కోర్టు నోటిఫికేషనే కొట్టేస్తుందని అన్నారు. ఇది నిరుద్యోగ యువత గుర్తించాలని అన్నారు. ఇచ్చిన హామీ మేరకు త్వరలోనే జాబ్ క్యాలెండర్‌ను తీసుకుని రాబోతున్నా మని రేవంత్‌రెడ్డి అన్నారు. యూపీఎస్సీ తరహాలో ప్రతీ ఏటా క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాలు భర్తీ చేస్తామన్నారు. జేఎన్టీయూ ఆధ్వర్యంలో నిర్వహించిన క్వాలిటీ విద్యపై జరిగిన సదస్సులో ముఖ్య అతిథులుగా సీఎం రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు.



మిగతా 2లో..

## హైదరాబాద్‌లో ప్రతిష్టాత్మక గ్లోబల్ అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సదస్సు

- సెప్టెంబర్ 5, 6 తేదీల్లో హెచ్‌ఐసీసీలో నిర్వహిస్తాం
- లోగోను ఆవిష్కరించిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్, (ప్రజా మంటలు): ప్రపంచమంతా ఆసక్తిగా చూస్తున్న ప్రతిష్టాత్మకమైన గ్లోబల్ అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సదస్సును ఈ ఏడాది సెప్టెంబర్ 5, 6 తేదీల్లో హైదరాబాద్లోని హెచ్‌ఐసీసీలో నిర్వహించనున్నట్లు ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ప్రకటించారు.

మిగతా 2లో..

## డ్రగ్స్ నిర్మూలనకు సహకరించండి

- ఈ విషయమై సీరియస్‌గా దృష్టి సారించాల్సిన అవసరం ఉంది
- స్కూళ్లు, కాలేజీల్లో ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ అవసరం ఎంతో ఉంది
- మోరల్ పోలీసింగ్ తో అన్ని రకాల సమస్యలను పరిష్కరించొచ్చు

హైదరాబాద్, (ప్రజా మంటలు):సమాజంలో ఉండే సమస్యలను మనమే గుర్తించి పరిష్కరించుకుంటే దుష్ఫలితాలను నివారించుకోవచ్చని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. జేఎన్టీయూలో స్టూడెంట్ వాలంటరీ పోలీసింగ్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ" సమాజంలో పెడధోరణులకు టెక్నాలజీ కూడా ఓ కారణంగా మారింది...

మిగతా 2లో..

# డ్రగ్స్ కట్టడికి సరికొత్త వ్యూహం

## - విద్యాలయాల్లో ప్రహరీక్లబ్‌లు ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం

హైదరాబాద్, (ప్రజా మంటలు): రాష్ట్రంలో డ్రగ్స్‌ను అరికట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సరికొత్త వ్యూహంతో ముందుకు వెళ్తోంది. ఈ క్రమంలో పాఠశాలల్ఓ చిన్నారులు డ్రగ్స్ బారిన పడకుండా కట్టుదిట్టమైన చర్యలకు ఉపక్రమించింది. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ హైస్కూళ్లల్లో ప్రహరీ క్లబ్ లను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. దీనికి సంబంధించి విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి బుర్రా వెంకటేశం ఆదేశాలు జారీ చేశారు. పిల్లలను మాదకద్రవ్యాల దుర్వినియోగం నుంచి దూరం చేయడానికి ప్రహరీ క్లబ్ లు ఏర్పాటుచేయనున్నారు. పాఠశాలల్లో ప్రహరీ క్లబ్ అధ్యక్షుడిగా హెడ్ మాస్టర్ లేదా ప్రిన్సిపాల్ ఉంటాడు. వైస్ ప్రెసిడెంట్ గా సీనియర్ టీచర్ లేదా ఫ్రెండ్లీ టీచర్ ఉంటారు. 6 నుంచి పదో తరగతి వరకు ప్రతి క్లాసు లో ఇద్దరు విద్యార్థులు స్థానికంగా ఉండే పోలీస్ స్టేషన్ నుంచి ఒక పోలీస్.. పేరెంట్స్ నుంచి ఒకరు ప్రహరీ క్లబ్ లో సభ్యులుగా ఉంటారు. పిల్లలు మత్తు పదార్థాలుగా ఉపయోగించే ఔషధ మందులు, పదార్థాలు.. ఇతర రకాల వస్తువులు చేరకుండా నిరోధించడానికి ఈ క్లబ్ లు ఏర్పాటు చేయనుంది. దీనికి సంబంధించి ప్రభుత్వం త్వరలోనే పూర్తి గైడ్ లైన్స్ విడుదల చేయనుంది.

# ఇక ప్రతీ జిల్లాకు ఏసీ బస్సు సర్వీసులు

- రద్దీకి అనుగుణంగా బస్సుల సంఖ్య పెంచుతాం
- నల్లగొండలో బస్ సర్వీసులు ప్రారంభించిన మంత్రులు పొన్నం, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



నల్గొండ (ప్రజా మంటలు): రద్దీకి అనుగుణంగా బస్సుల సంఖ్య పెంచుతున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. నల్గొండలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి ఆయన బస్సులను ప్రారంభించారు. నల్గొండ-హైదరాబాద్ మధ్య నాన్‌స్టాప్ ఏసీ, 3 డీలక్స్ బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. కొత్తగా 1000 బస్సులు కొన్నామని, మరో 1500 బస్సులకు ఆర్డర్ ఇచ్చినట్లు చెప్పారు. దసరా లోపు నల్గొండ జిల్లాకు 30 ఎక్స్‌ప్రెస్, 30 లగ్జరీ బస్సులు ఇస్తామని పేర్కొన్నారు. ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తున్నట్లు వివరించారు. ఆర్టీసీ ఉద్యోగులకు 21 శాతం డీఏ ఇచ్చామన్నారు. రూ.280 కోట్ల బకాయిల్లో రూ.80 కోట్లు చెల్లించినట్లు చెప్పారు. మిగిలిన రూ.200 కోట్లను నెలాఖరులోగా చెల్లిస్తామని తెలిపారు. ఆర్టీసీలో 3,035 ఉద్యోగ నియామకాలు చేపట్టామన్నారు. ప్రతి నియోజకవర్గ కేంద్రం నుంచి లగ్జరీ బస్సులు నడుపుతామన్నారు. అన్ని జిల్లా కేంద్రాల నుంచి ఏసీ బస్సులు ప్రారంభిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఇచ్చిన హామీ ప్రకారం మహాలక్ష్మి పథకం అమలు చేస్తున్నామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. త్వరలో నల్గొండ జిల్లాకు మరిన్ని బస్సులు తెస్తామన్నారు. కొత్త బస్సుల్లో నల్గొండకు 100 కేటాయించాలని కోరుతున్నట్లు పేర్కొన్నారు.

# రాజ్యాంగాన్ని రాజకీయంగా వాడుకోవడం బీజేపీకి అలవాటే..

- కేంద్ర సర్కారు నిర్ణయంలో ఆశ్చర్యం లేదు
- రాజ్యాంగ హత్యాదినంపై ప్రియాంక గాంధీ



దిల్లీ (ప్రజా మంటలు): దేశంలో అత్యవసర పరిస్థితిని విధించిన జూన్ 25ను ఇకపై ఏటా 'రాజ్యాంగ హత్యాదినం' (సంవిధాన్ హత్యాదివస్)గా జరుపుకోవాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయంపై కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంక గాంధీ (ఖతీతిఎజీనిఎజీ ఉజీనిటప్త్రతి) స్పందించారు.మోదీ సర్కార్ తీసుకున్న చర్యలపై మండిపడ్డారు. రాజ్యాంగాన్ని పూర్తిగా మార్చి ప్రతికూల రాజకీయాలకు పాల్పడేవారు ఇలా చేయడంలో వింతేమీ లేదని అని విమర్శలు గుప్పించారు."దేశంలోని గొప్ప వ్యక్తులు కలిసికట్టుగా స్వాతంత్ర్యాన్ని మాత్రమే కాకుండా రాజ్యాంగాన్ని రూపొందించుకున్నారు. కానీ, కేంద్రంలోని మోదీ సర్కార్ ఎప్పటి నుంచో రాజ్యాంగాన్ని మార్చాలని ప్రయత్నిస్తోంది.

మిగతా 2లో..

# ఉపఎన్నికల్లో 'ఇండియా' కూటమి జోరు..

## - దేశవ్యాప్తంగా 13 అసెంబ్లీ స్థానాల్లో 10 చోట్ల విజయం - 2 సీట్లకు పరిమితమైన భాజపా




హైదరాబాద్, (ప్రజా మంటలు): సార్వత్రిక ఎన్నికల తర్వాత అధికార, విపక్షాలకు తొలి పరీక్షగా భావించిన అసెంబ్లీల ఉప ఎన్నికల్లో 'ఇండియా కూటమి' జయకేతనం ఎగురవేసింది.దేశవ్యాప్తంగా 7 రాష్ట్రాల్లోని 13 అసెంబ్లీ స్థానాలకు జరిగిన ఉప ఎన్నికల ఫలితాల్లో విపక్ష కూటమి 10 చోట్ల విజయం సాధించింది. భాజపా రెండు స్థానాలకు పరిమితమైంది. మరో చోట స్వతంత్ర అభ్యర్థి గెలుపొందారు.పశ్చిమ బెంగాల్‌లోని 4, హిమాచల్ ప్రదేశ్‌లోని మూడు, ఉత్తరాఖండ్‌లోని రెండు, పంజాబ్, బిహార్, తమిళనాడు, మధ్యప్రదేశ్‌లోని ఒక్కో స్థానానికి జులై 10న ఉప ఎన్నిక పోలింగ్ జరిగింది. ఇందులో నాలుగు రాష్ట్రాల్లో ఇండియా కూటమి అధికారంలో ఉండగా.. మరో మూడుచోట్ల ఎన్డీయే ప్రభుత్వం ఉంది. శనివారం కౌంటింగ్ చేపట్టి ఫలితాలను ప్రకటించారు.హిమాచల్ ప్రదేశ్‌లోని దేహ్రాలో రాష్ట్ర ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు సతీమణి, కాంగ్రెస్ అభ్యర్థి కమలేశ్ ఠాకుర్ విజయం సాధించారు. తన సమీప

మిగతా 2లో..




# త్వరలో చర్లపల్లిలో చుకు..బుకు..

## - ఆధునాతన హంగులతో పూర్తి కావచ్చిన రైల్వేస్టేషన్

హైదరాబాద్, (ప్రజా మంటలు): చర్లపల్లి రైల్వే స్టేషన్ ఆధునీకరణకు నోచుకుంది. దీంతో ఇక సికింద్రాబాద్‌పై ఒత్తిడి తగ్గనుంది. ఈ క్రమంలో జంట నగరవాసులకు త్వరలో మరో రైల్వేస్టేషన్ అందుబాటులోకి రాబోతోంది. చర్లపల్లి రైల్వే టర్మినల్ ఆధునీకరణ పనులు దాదాపు పూర్తి కావచ్చాయి. ఎన్నికలకు ముందే ప్రారంభం కావాల్సిన ఈ స్టేషన్.. త్వరలోనే ప్రయాణికులకు అందుబాటులోకి రానుంది. ఈనేపథ్యంలో చర్లపల్లి రైల్వేస్టేషన్‌కు సంబంధించిన చిత్రాలను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తాజాగా ఎక్స్ వేదికగా పంచుకున్నారు. సుమారు రూ.434 కోట్ల బడ్జెట్‌తో రూపుదిద్దుకున్న ఈ రైల్వేస్టేషన్ తెలంగాణలో నాలుగో అతిపెద్ద రైల్వేస్టేషన్ కాబోతోందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఇప్పటికే 98 శాతం పనులు పూర్తయ్యాయని తెలిపారు. 9 ఎ÷-లాట్‌ఫామ్‌లు కలిగిన ఈ స్టేషన్ అందుబాటులోకి వస్తే హైదరాబాద్, సికింద్రాబాద్, కాచిగూడ రైల్వే స్టేషన్లలో రద్దీ తగ్గుతుందని పేర్కొన్నారు. సుదూర ప్రాంత రైళ్లు, ఎంఎంటీస్ రైళ్ల మధ్య మారడానికి ఈ స్టేషన్ వీలు కల్పిస్తుందన్నారు. మరోవైపు సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ పునర్నిర్మాణ పనులు జరుగుతున్నవేళ.. ఈ రైల్వే స్టేషన్‌ను త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# ప్రజా నాడి




# భారాసకు షాక్ పై షాక్

- కాంగ్రెస్‌లోకి చేరికల పరంపర..
- హస్తం తీర్థం పుచ్చుకున్న శేరిలింగంపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అరికపూడి గాంధీ
- కండువా కప్పి ఆహ్వానించిన సిఎం రేవంత్ రెడ్డి
- ఎమ్మెల్యేతో పాటు పలువురు కార్పోరేటర్ల చేరిక

హైదరాబాద్, (ప్రజా మంటలు): బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఒక్కొక్కరుగా కాంగ్రెస్ బాట పడుతున్నారు. తెలంగాణలో ఎన్నికల ముగిసిన నాటి నుంచి మొదలైన చేరికలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. గ్రేటర్ ఎమ్మెల్యేలు గులాబీ పార్టీకి గుడ్‌బై చెప్పేసి హస్తం పార్టీలో చేరుతున్నారు. ఇప్పటికే దాదాపు ఆరుగురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరగా.. ఆ సంఖ్య మరింత పెరుగుతోంది. శుక్రవారం బీఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కాంగ్రెస్

మిగతా 2లో..



# త్వరలో మరో వికెట్ !

- సీఎం రేవంత్‌రెడ్డితో పటాన్‌చెరు ఎమ్మెల్యే భేటి
- కాంగ్రెస్‌లోకి గూడెం మహిపాల్ రెడ్డి !

హైదరాబాద్, (ప్రజా మంటలు): బీఆర్ఎస్ పార్టీకి వరుస షాక్‌లు మీద షాక్‌లు తగులుతున్నాయి. ఇప్పటికే తొమ్మిది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. తాజాగా బీఆర్ఎస్ పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్లారు. దీంతో త్వరలో ఆయన కూడా కాంగ్రెస్‌లో చేరనున్నట్లు ప్రచారం జరుగుతోంది.

మొదటి పేజీ తరువాయి

## ఉద్యోగాల కోసం కొట్లాడి.. వాయిదా వేయమంటారా!

ఇంజనీరింగ్ విద్యపై విద్యాసంస్థల యాజమాన్యాలతో ఇంటరాక్షన్ ఏర్పాటు చేశారు. పుస్తకాల్లో చదువులకు, బయట మార్కెట్ లో సమాజానికి ఏమాత్రం పొంతన లేకుండా ప్రస్తుతం అకాడమిక్ సిలబస్‌లు ఉన్నాయని ముఖ్యమంత్రి అన్నారు. ప్రతి ఏటా లక్షల మంది ఇంజనీరింగ్ స్టూడెంట్లు పట్టాలు తీసుకుంటున్నారే తప్ప.. వారిలో పనితనం ఉండట్లేదని ఆయన అన్నారు. అంటే ఏటా లక్షమంది నిరుద్యోగులు వస్తున్నారని అన్నారు. ప్రపంచ దేశాల విద్యార్థులతో పోటీ పడే విధంగా టెక్నికల్ కోర్సులు సిలబస్ మారాలని రేవంత్ రెడ్డి కోరారు. ప్రభుత్వానికి భేషజాలు లేవు,నిరుద్యోగులకు మేలు జరిగేలా నిర్ణయాలు తీసుకుంటామన్నారు. నోటిఫికేషన్ల ప్రకారమే ప్రభుత్వం పరీక్షల నిర్వహణ ఉంటుందని అన్నారు. విద్యాసంస్థలు రాజకీయ పునరావాస కేంద్రాలుగా మారకూడదు అనేదే మా ప్రభుత్వ విధానమని వివరించారు. ప్రపంచంలో అద్భుతాలు సృష్టించేది ఇంజనీర్లు మాత్రమేనని... సివిల్, మెకానికల్ ఇంజనీరింగ్ కోర్సులను ప్రస్తుతం కాలేజీలు నిర్లక్ష్యం చేస్తున్నాయని రేవంత్ రెడ్డి అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో సంక్షేమమే ఫస్ట్ ప్రియారిటీగా ఉందని ఆ తర్వాతే అభివృద్ధి అని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో గ్లోబల్ ఏఐ సమ్మిట్ హైదరాబాద్ - 2024 లోగోను విడుదల చేశారు.ఇంజనీరింగ్ కాలేజీలు అంటే నిరుద్యోగులను ఉత్పత్తి చేసే ఫాక్టరీలుగా ఉండకూడదని సిఎం సూచించారు. గత ప్రభుత్వం ఫీజు రీయింబర్స్ మెంట్ చెల్లించలేదని.. ఈ అకాడమిక్ ఈయర్ నుంచి బకాయిలు లేకుండా ఫీజు రీయింబర్స్ చెల్లిస్తామన్నారు. ఫీజు రీయింబర్స్ మెంట్ తీసుకొచ్చిందే కాంగ్రెస్ ప్రభుత్వమని రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లో నాడు ఐడిపిఎల్‌ను ఇందిరా గాంధీ పెట్టడం వల్లే నేడు ఫార్మారంగం అభివృద్ధి చెందిందన్నారు. ఆ తరవాత హైదరాబాద్‌లో ఫార్మా రంగం బాగా అభివృద్ధి చెంది, కోవిడ్ వ్యాక్సిన్ ఉత్పత్తి చేసే స్థాయికి ఎదిగామని అన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశానికి అత్యంత అవసరమైంది సివిల్ ఇంజినీరింగ్. కొన్ని కళాశాలల్లో సివిల్ ఇంజినీరింగ్‌ను లేకుండా చేసే విధంగా ప్రణాళికలు చేస్తున్నారు. కళాశాలల్లో సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్ కోర్సులను కచ్చితంగా నడపాలి. ఈ కోర్సులు లేకపోతే దేశం ప్రమాదాన్ని ఎదుర్కొంటుందని హెచ్చరించారు. గత సీఎంలు తీసుకున్న విధానాల వల్ల మనం ఐటీ, ఫార్మా రంగాల్లో ముందున్నాం. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని కోర్సులు ఉండాలి. ఫార్మా, ఐటీ తర్వాత ఏఐ ప్రపంచాన్ని నడిపించబోతోంది. రాష్ట్రంలోని కళాశాలల్లో ఏఐకి సంబంధించిన కోర్సు ప్రవేశపెట్టాలి. ప్రభుత్వం కూడా అందుకు ప్రోత్సహిస్తుంది. త్వరలోనే స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి అటానమస్ హోదా ఇస్తాం. ప్రపంచంతోనే పోటీ పడే విధంగా మనం తయారు కావాలి. మా ప్రభుత్వం నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తోంది. అందుకోసం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది‘ అని సీఎం వివరించారు. 2030 నాటికల్లో ఐటీ రంగంలో కర్ణాటకని అధిగమిస్తామని ఐటీశాఖ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. 200 ఎకరాల్లో ఏఐ సిటీని నిర్మిస్తున్నామని ఆయన అన్నారు. మంచి సలహాలు ఇస్తే అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని శ్రీధర్ బాబు విద్యావేత్తలను కోరారు. రాబోయే రోజుల్లో సాఫ్ట్ వేర్ రంగంలో మనమే ముందుంటామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. జేఎన్‌టీయూ వీసీ బుర్రా వెంకటేశం, ఇంజినీరింగ్ కాలేజీల ప్రతినిధులు సమావేశానికి హాజరయ్యారు.

## హైదరాబాద్‌లో ప్రతిష్టాత్మక గ్లోబల్ అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సదస్సు

- సెప్టెంబర్ 5, 6 తేదీల్లో హెచ్ఐసీసీలో నిర్వహిస్తాం
- లోగోను ఆవిష్కరించిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు

గ్లోబల్ అర్టిఫిషియల్ సదస్సు లోగోను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఐటీ, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ తో పాటు ఐటీ శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ గ్లోబల్ అర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ సదస్సును హైదరాబాద్ వేదికగా నిర్వహించటం గర్వంగా ఉందని అన్నారు. సాంకేతిక ఆవిష్కరణలతో మన రాష్ట్రాన్ని మరింత ముందంజలో ఉంచేందుకు ఈ సదస్సు దోహద పడుతుందని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కృత్రిమ మేథా రంగ నిపుణులు, ఐటీ ఆవిష్కర్తలెందరినీ ఈ సందర్భంగా హైదరాబాద్ కు ఆహ్వానిస్తు న్నామని చెప్పారు. ‘మేకింగ్ ఏఐ వర్క్ ఎవ్రీ వన్..’ అనే ఇతి వృత్తంతో ఈ ఏడాది సదస్సును ఏర్పాటు చేస్తున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సమాజానికి ఎలా ప్రయోజనం చేకూరుస్తుందో.. ఎలా సాధికారత కల్పిస్తుందో అన్వేషించటమే లక్ష్యంగా ఈ సదస్సు జరుగుతుంది. దాదాపు రెండు వేల మంది ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరవుతారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్?బాబు మాట్లాడుతూ ఈ సదస్సు ఏఐ పరిజ్ఞానంతో కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు, ప్రపంచంలో ఉన్న సవాళ్లను పరిష్కరించేందుకు వీలుగా ఏఐ సామర్థ్యాలను అన్వేషించేందుకు ఈ సదస్సు కీలక వేదికగా ఉపయోగ పడుతుందని అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో జరిగే ఈ సదస్సు అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీ రంగంలో తెలంగాణ భవిష్యత్తుకు, కొత్త ప్రాజెక్టులకు నాంది పలుకనుంది. ఈ సదస్సుకు సంబంధించిన అధికారిక వెబ్‌సైట్ ను త్వరలోనే ప్రారంభించనున్నారు.

## రాజ్యాంగాన్ని రాజకీయంగా వాడుకోవడం బీజేపీకి అలవాటే..

- కేంద్ర సర్కారు నిర్ణయంలో ఆశ్చర్యం లేదు
- రాజ్యాంగ హత్యాదినంపై ప్రియాంక గాంధీ

దాన్ని రద్దు చేయడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తోంది. ప్రతికూల రాజకీయాలకు పాల్పడేవారు ‘సంవిధాన్ హత్యాదివస్’ ప్రకటించడంలో ఆశ్చర్యం ఏమీ లేదు. రాజ్యాంగంపై విశ్వాసం ఉన్నవారు మాత్రమే పరిరక్షణ కోసం పోరాడుతున్నారు” అని ప్రియాంక గాంధీ పేర్కొన్నారు.నాటి ప్రధానమంత్రి ఇందిరా గాంధీ 1975 జూన్ 25న దేశంలో ఎమర్జెన్సీ విధించిన సంగతి తెలిసిందే. ఆమె ప్రజాస్వామ్యం గొంతు నులిమేశారని.. కారణం లేకుండా లక్షలాది మందిని జైల్లో పెట్టారని ఎన్డీయే సర్కార్ గుర్తు చేసింది. ఆ చీకటి రోజులకు నిరసనగా ఇక నుంచి ఏటా జూన్ 25ను ‘సంవిధాన్ హత్యాదివస్’గా నిర్వహించాలని కేంద్రం నిర్ణయించింది. గెజిట్ నోటిఫికేషన్ కూడా విడుదల చేసింది. దీనిపై కాంగ్రెస్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇదంతా ప్రధాని మోదీ ఆధ్వర్యంలో జరుగుతున్న మరో కపట ప్రచార ఎత్తుగడ అని పేర్కొంది.

## డ్రగ్స్ నిర్మూలనకు సహకరించండి

- ఈ విషయమై సీరియస్‌గా దృష్టి సారించాల్సిన అవసరం ఉంది
- స్కూళ్లు, కాలేజీల్లో ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ అవసరం ఎంతో ఉంది
- మోరల్ పోలీసింగ్ తో అన్ని రకాల సమస్యలను పరిష్కరించొచ్చు

పిల్లలను మొబైల్ ఫోన్లకు దూరంగా ఉంచితే చాలా సమస్యలను నివారించవచ్చు.కుటుంబ వ్యవస్థ విచిన్నం కావడమే చిన్నారుల మానసిక బలహీనతలను కారణం.చిన్నారుల మానసిక దృఢత్వానికి ఉమ్మడి కుటుంబం తోడ్పడుతుంది.. పిల్లలను మానసికంగా సంసిద్ధం చేయాల్సిన అవసరం ఉంది.ఇందుకోసం పిల్లలకు సోషల్ పోలీసింగ్, కమ్యూనిటీ పోలీసింగ్ నేర్పించాల్సిన అవసరం ఉంది.డ్రగ్స్ నిర్మూలనపై సీరియస్ గా దృష్టి సారించాల్సిన అవసరం ఉంది...స్కూల్స్,కాలేజెస్ లో సబ్జెక్ట్ నేర్పించడమే కాదు... మోరల్ పోలీసింగ్ కూడా నేర్పించాలి.పిల్లల ప్రవర్తనలో మార్పులు గమనించే వ్యవస్థ ఉండాలని నిర్వాహకులకు సూచించాం..స్కూళ్లు, కాలేజీల్లో ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ అవసరం ఎంతో ఉంది..పోలీసులకు సమాచారం చేరవేసేలా వ్యవస్థను తయారు చేసుకుంటే.. రాష్ట్రాన్ని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చవచ్చు.డ్రగ్స్ నియంత్రణకు ప్రభుత్వం తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరోను ఏర్పాటు చేసింది.డ్రగ్స్ పై ప్రభుత్వం యుద్ధమే ప్రకటించింది.మీ అన్నగా పిలుపునిస్తున్నా... డ్రగ్స్ నిర్మూలనకు సహకరించండి.ఉద్యమాల గడ్డ తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలి. అన్ని ఇంటర్ , డిగ్రీ కళాశాలల్లో కేరళ మాదిరిగా మోరల్ పోలీసింగ్ సిస్టం ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులకు ఆదేశాలు ఇస్తున్నా... మోరల్ పోలీసింగ్ తో అన్ని రకాల సమస్యలను పరిష్కరించొచ్చు..రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహించాలని నిర్ణయించింది.ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక స్టేడియం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. భవిష్యత్ లో క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుంది.ప్రజాప్రతినిధి అనేది అత్యంత పవిత్రమైన బాధ్యత...ప్రజా సమస్యలపై ఫోకస్ గా పనిచేయడం వల్లే నేను ఈ స్థాయికి చేరా..సమస్యలకు భయపడి పారిపోవద్దు... నిలబడి సమస్యలపై పోరాడాలి.జీవితంలో ఫోకస్ గా పనిచేయండి.. లక్ష్యాలను సాధిస్తారు. నరేంద్రమోదీకైనా, బిల్ గేట్స్ కైనా, రేవంత్ రెడ్డికైనా రోజుకు 24 గంటలే..రోజుకు 16గంటలు మీరు ఎంత ఫోకస్ గా పని చేస్తారో... అది మీ లక్ష్యాన్ని అంత చేరువ చేస్తుంది..మన జీవితం మన చేతుల్లోనే ఉంది... మన జీవితాన్ని ఎలా డిజైన్ చేసుకోవాలో మన చేతుల్లోనే ఉంటుంది..గొప్ప వ్యక్తులు ఎవరూ గొప్ప కుటుంబాల నుంచి రాలేదు...ఎవరూ ఎవరికంటే తక్కువ కాదు” అని అన్నారు.

## ఉపఎన్నికల్లో ‘ఇండియా’ కూటమి జోరు..

భాజపా అభ్యర్థిపై 9వేల ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. నాలాగఢ్ స్థానంలో కాంగ్రెస్ నేత హర్‌దీప్ సింగ్ బవా 8,990 ఓట్ల తేడాతో భాజపా అభ్యర్థిపై విజయం సాధించారు. ఇక, హమీర్‌పూర్ స్థానంలో భాజపా అభ్యర్థి ఆశీష్ శర్మ గెలుపొందారు.పశ్చిమ బెంగాల్‌లో ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుపొంది జోరుమీదున్న తృణమూల్ కాంగ్రెస్.. తాజా ఉప ఎన్నికల్లోనూ హవా కొనసాగించింది. ఇక్కడ రాయ్‌గంజ్, రాణాఘాట్, బాగ్దా, మాణిక్‌తలా.. నాలుగు స్థానాల్లోనూ టీఎంసీ అభ్యర్థులు విజయం సాధించారు. ఇక, ఉత్తరాఖండ్‌లో మంగలౌర్, బద్రీనాథ్ స్థానాలను కాంగ్రెస్ దక్కించుకుంది పంజాబ్‌లోని జలంధర్ స్థానంలో ఆమ్ ఆద్మీ పార్టీ అభ్యర్థి మోహిందర్ భగత్ విజయం సాధించారు. తన సమీప భాజపా అభ్యర్థి శీతల్‌పై 37వేల ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. తమిళనాడులోని విక్రావండి స్థానంలో డీఎంకే అభ్యర్థి అన్నియుర్ శివ విజయం సాధించారు. మధ్యప్రదేశ్‌లోని అమర్‌వాడాలో భాజపా నేత కమలేశ్ షా గెలుపొందారు. బిహార్‌లోని రూపౌలి స్థానంలో స్వతంత్ర అభ్యర్థి శంక్ సింగ్ జయకేతనం ఎగురవేశారు.

## భారాసకు షాక్ పై షాక్

కండువా కప్పుకోగా.. శనివారం మరో ఎమ్మెల్యే అరికపూడి గాంధీ హస్తం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. మరోవైపు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరికలు ఇంతటితో ఆగనట్లు కనిపిస్తోంది. మరికొంత మంది కూడా బీఆర్ఎస్‌ను వీడిన వారి బాటలోనే నడుస్తున్నట్లు తెలుస్తోంది. శేరిలింగంపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అరికపూడి గాంధీ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో పార్టీలో గాంధీ చేరారు. ఉదయం 10 గంటలకు జూబ్లిహిల్స్‌లోని సీఎం నివాసంలో ఎమ్మెల్యే... కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. అరికపూడి గాంధీతో పాటు పలువురు కార్పొరేటర్లు, నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలాగే ఆదివారంఎమ్మెల్సీ నవీన్ కుమార్ రావు కాంగ్రెస్ గూటికి చేరనున్నారు. అరికెపూడి గాంధీ కాంగ్రెస్‌లో చేరగా, సీఎం రేవంత్‌రెడ్డి ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయనతో పాటు పలువురు అనుచరులు కాంగ్రెస్‌లో చేరారు. దీంతో హస్తం పార్టీలో చేరిన భారాస ఎమ్మెల్యేల సంఖ్య 9కి చేరింది. ఇప్పటికే రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, ఖైరతాబాద్ శాసనసభ్యుడు దానం నాగేందర్, భద్రాచలం శాసనసభ్యుడు తెల్లం వెంకట్రావు, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ కాంగ్రెస్‌లో చేరారు. అరికెపూడి గాంధీతో పాటు పలువురు కార్పొరేటర్లు కాంగ్రెస్‌లో చేరారు. శేరిలింగంపల్లి కార్పొరేటర్ నాగేందర్ యాదవ్, మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, చందానగర్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్‌రెడ్డి, హైదర్‌నగర్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్.. సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత వలసలతో హస్తం పార్టీ దూకుడు పెంచింది. ఓ వైపు ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీల చేరికలతో శాసనసభ, మండలిలో తన బలాన్ని పెంచుకుంటున్న కాంగ్రెస్ అటు జీహెచ్ఎంసీ కౌన్సిల్ లోనూ కార్పొరేటర్లను చేర్చుకుని నగరంపై పట్టు సాధించాలని చూస్తోంది. ఈ క్రమంలోనే పలువురు కార్పొరేటర్లను కాంగ్రెస్ లో చేర్చుకుంటుంది. దీంతో జీహెచ్ఎంసీ కౌన్సిల్ లో బీఆర్ఎస్ కార్పొటర్ల సంఖ్య 56 నుంచి 41 కి చేరింది. జీహెచ్ఎంసీ కౌన్సిల్ లో ప్రస్తుతం కాంగ్రెస్ కార్పొరేటర్ల సంఖ్య 3 నుంచి 25 కు చేరింది. బీజేపీ కార్పొరేటర్ల సంఖ్య 39కి చేరింది.



## ఇటలీలో ఇద్దరు వ్యక్తుల నుంచి 33 మంది భారత కార్మికులను విడుదల చేయించిన పోలీసులు

రోమ్ (ప్రజా మంటలు):
ఇటలీలో అత్యంత దయనీయ పరిస్థితుల్లో మగ్గుతున్న 33 మంది భారత కార్మికులను వెట్టి చాకిరీ నుంచి ఇటలీ పోలీసులు విముక్తి కల్పించారు. వెరోనా ప్రావిన్సులో వారి చేత చాకిరీ చేయించుకుంటున్న ఇద్దరు వ్యక్తుల నుంచి 5,45,300 మిలియన్ యూరోలను స్వాధీనం చేసుకున్నారు.ఇటీవల ఓ భారతీయ కార్మికుడు మెషినరీలో చేయి కోల్పోయిన ఘటన అనంతరం కార్మికుల దుర్భర పరిస్థితుల వ్యవహారం వెలుగులోకి వచ్చింది.తాజా కేసులో కార్మికుల చేత వెట్టి చాకిరీ చేయిస్తున్నదీ భారతీయులేనని తేలింది. తోటి భారతీయులను సీజనల్ వర్క్ పర్మిట్ మీద మెరుగైన జీవనం ఆశ చూపి ఒక్కొక్కరూ 17 వేల యూరోలు చెల్లించేలా ఒప్పందంతో ఇక్కడికి తీసుకొచ్చారని పోలీసులు తెలిపారు. వాస్తవానికి వారి చేత వారమంతా రోజుకు 10-12 గంటలు చొప్పున పనిచేయించుకుంటూ గంటకు కేవలం నాలుగు యూరోలు మాత్రమే చెల్లిస్తున్నారని తెలిపారు. అప్పు తీరే వరకు తమ వద్దే చాకిరీ చేయించుకుంటున్నట్లు తేలిందని పేర్కొన్నారు.అంతే కాకుండా పర్మినెంట్ వర్క్ పర్మిట్ కావాలంటే అదనంగా మరో 13 వేల యూరోలు చెల్లించాలని, అప్పటి వరకు కొందరి చేత ఉచితంగా పనిచేయించుకుంటున్నారని పోలీసులు పేర్కొన్నారు. దీంతో వలస కార్మికుల పట్ల అనైతికంగా వ్యవహరంచిన ఇద్దరిపై కార్మిక చట్టాలను అనుసరించి కేసులు నమోదు చేశారు. కార్మికులకు విముక్తి కల్పించడంతో పాటు వారికి రక్షణ, ఉపాధి అవకాశాలు, నివాస పత్రాలు అందించనున్నట్లు పోలీసులు తెలిపారు. ఇతర యూరోపియన్ దేశాలతో పోలిస్తే ఇటలీలో శ్రామిక శక్తి కొరత ఎక్కువ. దీంతో అక్రమ మార్గంలో కార్మికులను కొందరు నియమించుకుంటున్నారు. ముఖ్యంగా వ్యవసాయ రంగంలో 23 శాతం మంది అక్రమవలసదారులే ఉంటున్నారని గణాంకాలు చెబుతున్నాయి.

## దద్దరిల్లిన గాజా..

- హమాస్ మిలిటరీ చీఫ్ లక్ష్యంగా దాడులు ఇజ్రాయెల్ దాడులు
- 71 మంది మృతి!.. మరో 289 మందికి గాయాలు

గాజాస్ట్రిప్ (ప్రజా మంటలు): హమాస్ ఉగ్రవాదుల అంతమే లక్ష్యంగా గాజాపై ఇజ్రాయెల్ మరోసారి విరుచుకుపడింది. ఖాన్ యూనిస్ ప్రాంతంపై జరిపిన భీకర వైమానిక దాడుల్లో 71 మంది మృతి చెందారు.మరో 289 మందికి గాయాలైనట్లు గాజా ఆరోగ్య విభాగం వెల్లడించింది. హమాస్ మిలిటరీ వింగ్ కమాండర్ మహమ్మద్ డెయిఫ్ మరో కీలక కమాండర్ రఫా సలామాలే లక్ష్యంగా ఈ దాడులు జరిపినట్లు ఇజ్రాయెల్ తెలిపింది. అయితే.. వారి ప్రస్తుత పరిస్థితి గురించి మాత్రం వెల్లడించలేదు.ఖాన్ యూనిస్‌లోని అల్-మువాసీలో తాజా దాడులు జరిగినట్లు గాజా ఆరోగ్య విభాగం తెలిపింది. ఉత్తర రఫా నుంచి ఖాన్ యూనిస్ వరకు విస్తరించి ఉన్న ఈ ప్రాంతంలో ప్రస్తుతం వేలాదిమంది పాలస్తీనీయులు ఆశ్రయం పొందుతున్నారని వెల్లడించింది. ఇజ్రాయెల్ సైన్యమే గతంలో ఈ ప్రాంతాన్ని సేఫ్ జోన్‌గా గుర్తించి, నిరాశ్రయులు అక్కడే ఆశ్రయం పొందాలని సూచించినట్లు సమాచారం. ఇదిలా ఉండగా.. గత ఏడాది ఇజ్రాయెల్‌పై హమాస్ మెరుపు దాడుల వెనుక ప్రధాన సూత్రధారి మహమ్మద్ డెయిఫేనన్న వాదనలు ఉన్నాయి.

## తెలంగాణకు రైల్వేకోచ్ ఫ్యాక్టరీ హామీ ఏమైంది?

- ఎప్పుడిస్తారు..?: మాజీ ఎంపీ వినోద్

హైదరాబాద్, (ప్రజా మంటలు):
తెలంగాణకు రైల్వేకోచ్ ఫ్యాక్టరీ ఎప్పుడిస్తారని మాజీ ఎంపీ వినోద్ కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు.”తెలంగాణలో భాజపాకు ఎనిమిది ఎంపీలున్నారు. వారిలో ఇద్దరు కేంద్రమంత్రులు. తెలంగాణకు రైల్వే కోచ్ ఫ్యాక్టరీ కావాలని ఎప్పటి నుంచో అడుగుతున్నాం. విభజన చట్టంలో కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ప్రస్తావన ఉంది. విభజన చట్టం ప్రకారం రాష్ట్రానికి ఇవ్వాల్సినవి ఇవ్వాలి. పదేళ్లలో భారాస ఈ విషయంపై పార్లమెంటులో చాలా సార్లు మాట్లాడింది.కేసీఆర్ ప్రధాని నరేంద్రమోదీని కలిసి కూడా మాట్లాడారు. వ్యాగన్ రిపేర్ ఫ్యాక్టరీ ఇచ్చి కోచ్ ఫ్యాక్టరీ ఇచ్చినట్లుగా చెబుతున్నారు. అదో చిన్న పరిశ్రమ. ఏపీకి రూ.60 వేల కోట్లు ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నాం. అక్కడో ప్రాంతీయ పార్టీని గెలిపించినందుకే అవన్నీ వచ్చాయి. చంద్రబాబు, తెదేపా అవసరం ఉంది కాబట్టే మోదీ అలా చేశారు. తెలంగాణకు కూడా ఇవ్వాల్సినవి తప్పకుండా ఇవ్వాలి. అందరినీ సమానంగా చూడాల్సిన భాజపా ఇచ్చిన హామీని ఎందుకు నిలబెట్టుకోవడం లేదు” అని వినోద్ ప్రశ్నించారు.

## బైడెన్‌కు ప్రపంచ నేతల మద్దతు

వాషింగ్టన్ (ప్రజా మంటలు):
అమెరికా అధ్యక్ష రేసులో ఉన్న జో బైడెన్ వయసు ఎన్నికల్లో కీలకాంశంగా మారింది. ఆయన దిగిపోవాలని స్వపక్షం నేతలే డిమాండు చేస్తున్నారు.ఈనేపథ్యంలో ఆయనకు ప్రపంచస్థాయి నేతల నుంచి మద్దతు దక్కింది. మూడు రోజుల పాటు జరిగిన నాటో దేశాధినేతల సదస్సులో వారు ఆయన్ను గమనించారు.రేసు నుంచి బైడెన్ వైదొలగాలంటూ వస్తోన్న విమర్శలపై బ్రిటన్ కొత్త ప్రధాని కీర్ స్టార్మర్ మాట్లాడుతూ.. “తమ అధ్యక్షుడిగా ఎవరుండాలో అమెరికా ప్రజలు నిర్ణయించుకోవాలి. చర్చల సమయంలో ఆయన మంచి ఫామ్‌లో కనిపించారు” అని అన్నారు. “డిన్నర్‌లో భాగంగా బైడెన్‌తో సుదీర్ఘంగా మాట్లాడాను. బాధ్యతాయుతమైన అధ్యక్షుడిని చూశాను. ఆయనకు తెలిసిన విషయాలపై మంచి స్పష్టతతో ఉన్నారు. కొన్నిసార్లు పొరపాట్లు జరుగుతుంటాయి. అలా నాక్కూడా జరిగాయి. భవిష్యత్తులోనూ అలా జరగొచ్చు” అని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మేక్రాన్ అభిప్రాయపడ్డారు. జర్మనీ అధ్యక్షుడు ఒలాఫ్ స్కాల్జ్ కూడా ఇదే తరహాలో స్పందించారు. “మీరు ఒక వ్యక్తిని తదేకంగా గమనిస్తే.. ఆ పొరపాట్లు ఎక్కువగా కనిపిస్తుంటాయి” అని వ్యాఖ్యానించిన ఆయన అవేం పెద్ద విషయాలు కాదన్నారు.ప్రత్యర్థి డొనాల్డ్ ట్రంప్‌తో జరిగిన టీవీ చర్చలో తడబడిన బైడెన్.. వాషింగ్టన్‌లో జరిగిన నాటో శిఖరాగ్ర సదస్సు సందర్భంగా కూడా తన పొరపాట్లను కొనసాగించారు. ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్ అనబోయి ట్రంప్ అన్నారు. అలాగే ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీని పుతిన్ అంటూ పరిచయం చేశారు. 81 ఏళ్ల వయసులో బైడెన్ మానసిక సామర్థ్యం సన్నగిల్లుతోందని విమర్శలు వస్తోన్న తరుణంలో ఈ పరిణామాలు చోటుచేసుకున్నాయి. తాను రేసు నుంచి వైదొలగనని, ట్రంప్ ప్రమాదకర ముప్పు అని తాజా ఎన్నికల ర్యాలీలో అమెరికన్ పౌరులను బైడెన్ హెచ్చరించారు.

## సోనియాతో హేమంత్ సోరెన్ దంపతుల భేటీ

మర్యాద పూర్వకంగా కలిసనట్లు వెల్లడి

న్యూఢిల్లీ (ప్రజా మంటలు):
ఝార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ తిరిగి పదవీ బాధ్యతలు స్వీకరించిన కొన్ని రోజులకు శనివారం ఢిల్లీలో కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చీఫ్ సోనియా గాంధీతో భేటీ అయ్యారు. భార్య కల్పనతో కలిసి హేమంత్ సోరెన్ ఢిల్లీలో 10 జన్‌పథ్ నివాసంలో సోనియాతో సమావేశం అయ్యారు. ఇది మర్యాదపూర్వక సమావేశమేనన్న సోరెన్ లోక్‌సభ ఎన్నికల తరువాత, తాను జైలులో నుంచి విడుదల అయిన పిమ్మట సోనియాను కలుసుకోలేదు కనుక ఆమెతో భేటీ కోసం వచ్చినట్లు తెలియజేశారు. ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల గురించి సోనియాతో చర్చించారా అని విలేకరులు ప్రశ్నించినప్పుడు, 'ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి



చర్చలు కొనసాగుతాయి/ ఎన్నికల గురించి చర్చించలేదు' అని సోరెన్ సమాధానం ఇచ్చారు. 'భారతీయులు అత్యంత సున్నిత మనస్కులు, సహనశీలురు. వారు వీలైనంత వరకు సహనం వహిస్తారు. సహనం కోల్పోతే వోటింగ్ ద్వారా తమ మాట వినిపిస్తారు' అని ఆయన చెప్పారు, ఢిల్లీ ముఖ్యమంత్రి అర్వింద్ కేజ్రీవాల్‌కు కూడా త్వరలో బెయిల్ మంజూరు అవుతుందని సోరెన్ ఆశాభావం వెలిబుచ్చారు. భూ కుంభకోణంతో ముడిపడిన మనీ లాండరింగ్ కేసు సందర్భంగా ఇడి జనవరి 31న అరెస్టు చేయడానికి ముందు జెఎంఎం ఎగ్జిక్యూటివ్ అధ్యక్షుడు హేమంత్ సోరెన్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. జైలులో సుమారు ఐదు మాసాలు గడిపిన అనంతరం సోరెన్ బెయిల్ సంపాదించి ఈ నెల 4న తిరిగి ముఖ్యమంత్రి అయ్యారు. ఝార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ శనివారం ఢిల్లీ ముఖ్యమంత్రి అర్వింద్ కేజ్రీవాల్ భార్య సునీతా కేజ్రీవాల్‌తో కూడా సమావేశం అయ్యారు. ఢిల్లీ సిఎం అధికార నివాసంలో జరిగిన ఆ సమావేశానికి ఆప్ రాజ్యసభ ఎంపి సంజయ్ సింగ్ కూడా హాజరయ్యారు. 'నియంతృత్వానికి వ్యతిరేకంగా ఇండియా సంఘటితంగా ఉంది' అనే వ్యాఖ్యతో ఆప్ ఆ సమావేశం వీడియోను 'ఎక్స్'లో పోస్ట్ చేసింది.

## ఒకటో తేదీన వేతనాలు ప్రకటనలకే పరిమితం

- మోడల్ స్కూల్ టీచర్లకు అందని జీతాలు
- మాజీమంత్రి హరీశ్ రావు విమర్శలు



హైదరాబాద్, (ప్రజా మంటలు):
ఒకటో తేదీనే ప్రభుత్వ ఉద్యోగులకు వేతనాలు చెల్లిస్తున్నట్లు గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం, ఆచరణలో మాత్రం అలసత్వం ప్రదర్శిస్తున్నదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. ఒకటో తేదీన వేతనాలు చెల్లిస్తున్నమనే మాటలు కేవలం పత్రికా ప్రకటనలకు మాత్రమే పరిమితం అవుతున్నాయని తెలిపారు. మోడల్ స్కూల్ టీచర్లకు గత 7 నెలల నుండి ఏ నెలలో కూడా 1వ తేదీన వేతనాలు చెల్లించకపోవడం కాంగ్రెస్ మోసపూరిత వైఖరికి నిదర్శనం అని మండిపడ్డారు. ఈనెల 13 రోజులు గడిచినప్పటికీ మోడల్ స్కూల్స్ రెగ్యులర్ టీచర్స్ జీతాలు అందక అనేక ఆర్థికపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నెల 8వ తేదీన సగం మంది ఉద్యోగులకు మాత్రమే వేతనాలు చెల్లించిన సర్కారు, రంగారెడ్డి, నిజామాబాద్, వనపర్తి, సూర్యపేట, సంగారెడ్డి, సిద్దిపేట, సిరిసిల్ల, పెద్దపల్లి మొత్తం 8 జిల్లాలో పని చేస్తున్న వెయ్యి మందికి పైగా రెగ్యులర్ టీచర్లకు ఇంకా వేతనాలు చెల్లించలేదు. వీరితో పాటు మోడల్ స్కూల్స్‌లో పని చేసే ఔట్ సోర్సింగ్, హవర్లీ బేస్డ్ టీచర్స్ (ఊ॥ఃు) దాదాపు 2వేల మందికి ప్రభుత్వం వేతనాలు చెల్లించలేదు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే ఉపాధ్యాయులను గౌరవించి ప్రతి నెలా ఒకటో తేదీన వేతనాలు చెల్లించాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పని చేసే గెస్ట్ లెక్చరర్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పడం బాధాకరం అని హరీశ్‌రావు అన్నారు. అధికారంలోకి రాగానే రూ. 42 వేల వేతనం చెల్లిస్తామని అభయహస్తం మేనిఫెస్టోలో చెప్పిన కాంగ్రెస్ పార్టీ, వారి ఉద్యోగ భవిష్యత్‌ను దెబ్బతీసేలా కేవలం మార్చి 31 నుంచి జులై 31 వరకే కొనసాగింపు ఉత్తర్వులు ఇవ్వడం దుర్మార్గం. ఇందులో ఏప్రిల్, మే నెలల్లో సెలవులే ఉండగా, కేవలం జూన్, జులై నెలకు మాత్రమే పొడిగింపు ఇచ్చి చేతులు దులుపుకున్నారు. ఈ నిర్ణయం వల్ల గత 10 సంవత్సరాలుగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పని చేస్తున్న1654 మంది గెస్ట్ లెక్చరర్ల భవిష్యత్తు ప్రశ్నార్థకమయ్యే పరిస్థితి వచ్చింది అని హరీశ్‌రావు తెలిపారు. విద్యాసంవత్సరం మధ్యలో ఉద్యోగాలు నిలిపివేస్తే, ఎలా బతికేది అని లెక్చరర్లు, వారి కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి విద్యాసంవత్సరానికి పొడిగింపు ఉత్తర్వులు ఇచ్చింది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నది. గెస్ట్ లెక్చరర్ల వ్యవస్థను ఎత్తేసేందుకు కుట్ర చేస్తున్నట్లు వారు ఆందోళనలో ఉన్న నేపథ్యంలో ప్రభుత్వం తక్షణం స్పందించి సమస్యలు పరిష్కరించాలి. అభయహస్తం మేనిఫెస్టోలో హామి ఇచ్చినట్లుగా గెస్ట్ లెక్చరర్లకు భరోసా ఇవ్వడంతో పాటు, నెలకు రూ. 42 వేల వేతనం చెల్లించి, విద్యాసంవత్సరం చివరి వరకు ఉద్యోగ కాలాన్ని పొడగించాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# కెయూ వసతి గృహంలో ఊడిపడ్డ పెచ్చులు

## ఆందోళనకు దిగిన విద్యార్థులు

వరంగల్,జూలై13 (ప్రజా మంటలు):
వరంగల్‌లోని కాకతీయ విశ్వవిద్యాలయ హాస్టల్‌లో సీలింగ్ ఫ్యాన్ ఊడిపడిన విషయం మరువక ముందే మరో ఘటన చోటుచేసుకున్నది. వర్సిటీలోని పోతన ఉమెన్స్ హాస్టల్‌లోని ఓ గదిలో అర్ధరాత్రి స్లాబ్ కుప్పకూలింది. అయితే ఆ సమయంలో గదిలో ఎవ్వరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. అయితే ఈ ఘటపై విద్యార్థులు ఆగ్రహం వ్యక్తంచేశారు. హాస్టల్‌లో ఉండాలంటే ప్రాణాలమీదికి వస్తున్నదని, ఎన్నిసార్లు వర్సిటీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా లాభం లేకుండా పోతున్నదని చెప్పారు. హాస్టల్ వార్డెన్‌ను నిలదీశారు. పైకప్పు ఊడిన ఘటనపై విద్యార్థులు ఆందోళనకు దిగారు. రాణిరుద్రమదేవి హాస్టల్‌ను పరిశీలించడానికి వచ్చిన రిజిస్ట్రార్ మల్లారెడ్డిని నిలదిశారు. హాస్టళ్లను ఎవరూ పట్టించుకోవడం లేదంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆయనతో వాగ్వాదానికి దిగారు. రిజిస్ట్రార్ గోబ్యాక్ అంటూ నినాదాలు చేశారు.కాగా, గత నెల 29న వర్సిటీ క్యాంపస్‌లోని ఉమెన్స్ హాస్టల్‌లో సీలింగ్ ఫ్యాన్ ఊడిపడటంతో పీజీ ఫస్ట్ ఇయర్ చదువుతున్న లూనావత్ సంధ్య అనే విద్యార్థిని తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే. ఫ్యాన్ మీదపడంతో ఆమె తలకు తీవ్రగాయమైంది. తోటి విద్యార్థులు వెంటనే ఆమెను దవాఖానకు తరలించారు. ఈ క్రమంలో హాస్టల్‌లోని ఓ గదిలో పైకప్పు పెచ్చులు ఊడిపడిన ఘటనపై కాకతీయ విశ్వవిద్యాలయంలో విద్యార్థులు ఆందోళన చేపట్టారు. కేయూలోని రాణిరుద్రమ హాస్టల్‌ను శనివారం రిజిస్ట్రార్ మల్లారెడ్డి పరిశీలించారు. దీంతో విద్యార్థులు ఆయన్ను అడ్డుకున్నారు. హాస్టళ్లను ఎవరూ పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రిజిస్ట్రార్ గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. కేయూ రిజిస్ట్రార్ తో వాగ్వాదానికి దిగారు. శుక్రవారం కేయూ వసతిగృహంలోని ఓ గదిలో పైకప్పు పెచ్చులు ఊడిపడ్డాయి. ఆ సమయంలో విద్యార్థులు లేకపోవడంతో ప్రమాదం తప్పింది.

# హైదరాబాద్‌లో రెచ్చిపోతున్న రౌడీమూక

### కిడ్నాప్ కేసులో పోలీసులపైకి దాడికి రైడీల యత్నం

హైదరాబాద్,జూలై13 (ప్రజా మంటలు):
హైదరాబాద్‌లో రౌడీ మూకలు, దొంగల ముఠాలు రెచ్చిపోతున్నాయి. వారి ఆగడాలను అడ్డుకునేందుకు యత్నించిన పోలీసులపైనే దాడులకు తెగబడుతున్నాయి. ఇటీవల అంబర్‌పేట వద్ద పార్థి గ్యాంగ్ ముఠా సభ్యులను పట్టుకోవడానికి పోలీసులు యత్నించగా.. నిందితులు కత్తులతో దాడి చేశారు. ఈ నేపథ్యంలో పోలీసులు గాల్లోకి కాల్పులు జరిపి మరీ వారిని అరెస్టు చేశారు. మరో రౌడీ మూక గండిపేట బృందావన్ కాలనీలో పోలీసులపై దాడికి యత్నించింది. గురువారం జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఓ కిడ్నాప్ కేసులో నిందితులను పట్టుకునేందుకు వెళ్లగా ఈ ఘటన చోటు చేసుకుంది. పోలీసులపై కత్తులు, హాకీస్టిక్స్‌తో రౌడీ మూక దాడికి యత్నించింది. వారిని కట్టడి చేయడానికి అక్కడున్న పోలీసులు స్టేషన్‌కు సమాచారం ఇచ్చి అదనపు బలగాలను రప్పించారు. దీంతో రౌడీ మూక పరారయ్యేందుకు యత్నించింది. పారిపోతున్న వారిలో నలుగురిని పోలీసులు పట్టుకున్నారు. భూ వివాదం నేపథ్యంలో ఈ నెల 10న నరేందర్, ప్రవీణ్‌ను ఈ ముఠా సభ్యులు కిడ్నాప్ చేశారు. రూ.25 కోట్ల విలువైన స్థలంలో వీరు తిష్టవేశారు. దీంతో బాధితులు కబ్జా విషయమై పోలీసులకు ఫిర్యాదు చేయగా.. వారిని అరెస్టు చేసే సమయంలో ప్రతిఘటన ఎదురైంది. ఎట్టకేలకు అరెస్టు చేసిన వారిని పోలీసులు శుక్రవారం ఉప్పర్‌పల్లి కోర్టులో హాజరుపర్చగా నిందితులకు న్యాయస్థానం ఏడు రోజులు రిమాండ్ విధించింది.

# కొత్తూరు జంక్షన్ వద్ద ప్రమాదం

## స్కూటీపై వెళుతున్న వ్యక్తి మృతి

రంగారెడ్డి,జూలై13 (ప్రజా మంటలు):
లారీ డ్రైవర్ నిర్లక్ష్యానికి నిండు ప్రాణం బలైంది. రంగారెడ్డి జిల్లా కొత్తూరు వై జంక్షన్ వద్ద ఓ డీసీఎం యూటర్న్ తీసుకుంటున్నది. అదే సమయంలో పైపుల లోడుతో వస్తున్న కంటైనర్ డ్రైవర్ దగ్గరికి వచ్చిన తర్వాత దానిని గమనించాడు. వెంటనే కుడివైపు లారీని తిప్పాడు. దీంతో డీసీఎంను ఢీకొట్టుకుంటూ రోడ్డుకు అవతలివైపు వెళ్లిన కంటైనర్.. కాటన్ లోడుతోవెళ్తున్న మరో లారీని ఢీకొట్టింది. అదే వైపు నుంచి స్కూటీ వెళ్తున్న అంజయ్యపై లారీ పడిపోయింది. దీంతో అతడు అక్కడికక్కడే మృతిచెందాడు. స్కూటీ వెనక సీట్‌లో కూర్చున్న మరో వ్యక్తి తీవ్రగా గాయపడ్డాడు. ఈ విషాద ఘటన శుక్రవారం మధ్యాహ్నం జరిగింది. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది. స్కాప్ డీసీఎం కొత్తూరు టౌన్ నుంచి, వై జంక్షన్ వద్ద హైవేపై యూటర్న్ అవుతుంది. అదే సమయంలో కర్నూల్ నుంచి హైదరాబాద్ వైపు పైపుల లారీ కంటైనర్ ను డ్రైవర్ ప్రహాల్లాద అతివేగంగా నడుపుకుంటూ వచ్చి కుడివైపు టర్న్ చేస్తూ స్కాప్ డీసీఎంను ఢీ కొట్టుకుంటూ హైదరాబాద్ నుంచి కర్నూల్‌కు వెళుతున్న కాటన్ దిమ్మెల లారీని కూడా ఢీకొట్టాడు. లారీ ఎడమవైపు పల్టీ కొట్టింది. అదే వైపు నుంచి స్కూటీ నడుపుకుంటూ వెళ్తున్న పెంజర్ల గ్రామానికి చెందిన కందివనం అంజయ్య పై పడింది. దీంతో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని షాద్‌నగర్ కమ్యూనిటీ ఆస్పత్రికి తరలించారు. స్కూటీ వెనుక ఉన్న దినేష్‌కు గాయాలు అయ్యాయి. అలాగే కంటైనర్ డ్రైవర్ ప్రహాల్లాద కూడా గాయపడ్డాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని కొత్తూరు సీఐ నరసింహారావు తెలిపారు.

# ఒడిషాలో ప్రమాదానికి గురైన హైదరాబాద్ బస్సు

హైదరాబాద్,జూలై13 (ప్రజా మంటలు):
హైదరాబాద్ నుంచి యాత్రికులతో బయలుదేరి ఒడిశా వెళ్లిన ఓ బస్సు ప్రమాదానికి గురైంది. వివరాల్లోకి వెళితే.. హైదరాబాద్ పాతబస్తీలోని ఛత్రినాక ప్రాంతానికి 23 మంది తీర్థయాత్ర నిమిత్తం ఒడిశా వెళ్లారు. బరంపురం సమీపంలో వీరు ప్రయాణిస్తున్న బస్సును మరో ట్రావెల్ బస్సు ఢీకొంది. ఈ ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే మృతిచెందారు. మృతులను ఉదయ్‌సింగ్, క్రాంతిభాయ్, ఉప్పలయ్యగా గుర్తించారు. మరో 20 మందికి గాయాలయ్యాయి. వారిని చికిత్స నిమిత్తం సమీపంలోని ఆస్పత్రికి తరలించారు.

# తిరుమలకు పోటెత్తిన భక్తులు

## శ్రీవారి దర్శనం కోసం 30 గంటల సమయం

తిరుమల,జూలై13 (ప్రజా మంటలు):



శ్రీవారి దర్శనానికి తిరుమలలో భక్తుల రద్దీ శనివారం పెరిగింది. భారీగా భక్తులు తరలి రావడం, ఉచిత సర్వదర్శనం టైమ్ స్లాట్ లేని భక్తులతో వైకుంఠం క్యూ కాంప్లెక్స్, నారాయణగిరి షెడ్లు నిండిపోయి రింగు రోడ్డు మీదుగా అక్టోపస్ భవనం వరకు దాదాపు 3 కిలోమీటర్ల వరకు క్యూలైన్లు బారులుదీరాయి. వీరికి శ్రీవారి దర్శనం కోసం 30 గంటల సమయం పడుతుందని తితిదే ప్రకటించింది. క్యూ లైన్లలో ఉన్న భక్తులకు తాగునీరు, అన్నప్రసాదాలను సిబ్బంది అందిస్తున్నారు. అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. తితిదే భద్రతాధికారులు, అధికారులు ఎప్పటికప్పుడు క్యూలైన్లను పర్యవేక్షిస్తూ భక్తులకు ఇబ్బంది లేకుండా తగిన చర్యలు తీసుకుంటున్నారు. ఈ రద్దీ ఆదివారం వరకు కొనసాగే అవకాశం ఉంది.

# ఎయిమ్స్ నుంచి రాజ్‌నాథ్ డిశ్చార్జ్

## ఆరోగ్యంగానే ఉన్నారని వెల్లడి

న్యూఢిల్లీ,జూలై13(ప్రజా మంటలు):
వెన్నునొప్పి కారణంగా ఎయిమ్స్‌లో చేరిన కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ శనివారం మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయ్యారు. రెండ్రోజుల క్రితం ఆయన వెన్నునొప్పి కారణంగా ఆసుపత్రిలోని న్యూరోసర్జరీ విభాగంలో చేరారు. నొప్పి తీవ్రతను గుర్తించి చికిత్స అందించామని, ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని ఎయిమ్స్ మెడికల్ సెల్ ఇన్‌చార్జి డాక్టర్ రీమా దాదా తెలిపారు. ‍ాజ్‌నాథ్ సింగ్ మూడ్రోజుల క్రితమే 73వ వసంతంలోకి అడుగుపెట్టారు. ఈ సందర్భంగా ఆయనకు మోదీ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కఠోర శ్రమ, సేవాభావంతో ప్రజల మన్ననలను రాజ్‌నాథ్ అందుకున్నారని, రక్షణ శాఖ మంత్రిగా భారతదేశ రక్షణ సంపత్తిని పటిష్టం చేయడంలో ముందున్నారని అన్నారు. రాజ్‌నాథ్ సింగ్ చిరకాలం ఆయురారోగ్యాలతో ఉండాలని తన సందేశంలో మోదీ అభిలషించారు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన రాజ్‌నాథ్ ఆర్‌ఎస్‌ఎస్ విద్యార్థి విభాగమైన అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ సభ్యుడిగా తన కెరీర్ ప్రారంభించి, ఆ తర్వాత బీజేపీ యువజన విభాగంలో చేరారు. వివాదరహితుడిగా పేరున్న ఆయన ప్రస్తుతం లక్నో లోక్‌సభకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

# నిరుద్యోగులను మోసగించిన షాదాబ్ అలాం

## అరెస్ట్ చేసిన సైబర్ సెక్యూరిటీ పోలీసులు

హైదరాబాద్,జూలై13(ప్రజా మంటలు):
భారత్‌కు చెందిన నిరుద్యోగ యువతను ఉద్యోగం పేరుతో కాంబోడియా పంపించి మోసాలు చేయిస్తోన్న కీలక నిందితుడిని సైబర్ సెక్యూరిటీ బ్యూరో పోలీసులు అరెస్టు చేశారు. ఢిల్లీలో షాదాబ్ అలాంను అరెస్టు చేసిన పోలీసులు నగరానికి తీసుకొచ్చి నాంపల్లి కోర్టులో హాజరుపర్చారు. కోర్టు 14 రోజుల రిమాండ్ విధించగా చంచల్‌గూడ జైలుకు తరలించారు. సిరిసిల్లకు చెందిన బాధితుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన సిరిసిల్ల పోలీసులు గతంలో ఏజెంట్ సాయిప్రసాద్, ఢిల్లీకి చెందిన మరో ఏజెంట్ అన్సారీని అరెస్టు చేశారు. దుబాయ్‌లో ఉండి చైనీయులకు సహకరిస్తున్న షాదాబ్ ఢిల్లీకి వచ్చినట్టు తెలుసుకుని అరెస్టు చేశారు. దుబాయ్‌లో ఉంటున్న షాదాబ్.. కాంబోడియా దేశంలో చైనీయుల కోసం పనిచేస్తున్న దీపు అనే వ్యక్తికి ఏజెంటుగా ఉన్నట్టు పోలీసులు గుర్తించారు. చాలా మంది యువతను మోసం కాంబోడియా పంపినట్టు గుర్తించారు. మే 16న సిరిసిల్ల పీఎస్‌లో నమోదైన ఈ కేసు సైబర్ సెక్యూరిటీ బ్యూరోకి బదిలీ అయింది.

# ప్రజా సమస్యలు పరిష్కరించండి

## సీపీఎం నేత బీవీ. రాఘవులు డిమాండ్

అమరావతి,జూలై13(ప్రజా మంటలు):
ప్రజా సమస్యలను తర్వగా పరిష్కరించాలని సీపీఎం పోలిట్ బ్యూరో సభ్యులు బీవీ. రాఘవులు డిమాండ్ చేశారు. రెండు రోజుల పాటు సీపీఎం సమావేశాలు నిర్వహించారు. శనివారంతో సమావేశాలు ముగిశాయి. ఈ సమావేశాల్లో పలు తీర్మానాలు చేశారు. ఈ సమావేశాల్లో సీపీఎం పోలిట్ బ్యూరో సభ్యులు యం. ఏ. బేబి, బీవీ. రాఘవులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీఎం నేతలు మాట్లాడుతూ... ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించేలా పాలకులపై ఒత్తిడి తేవాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. విశాఖ స్టీల్ ప్రైవేటీకరణ నిలిపి వేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ప్రధాని నరేంద్రమోదీని ఒప్పించాలని తీర్మానించారు. ఉపాధి హామీ చట్టానికి నిధులు పెంచాలని, బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కేంద్ర బ్జడెట్‌లో రూ. 2 లక్షల కోట్లు కేటాయించి పట్టణ ప్రాంతాలకు విస్తరించాలని కోరారు. తెలుగుదేశం ప్రకటించిన సూపర్ 6 హామీలను సత్వరమే అమలు చేయటానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. ప్రస్తుత ప్రభుత్వం జీపీఎస్‌ఐ విడుదల చేసిన గెజిట్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సీపీఎస్, జీపీఎస్ రద్దుకోసం, పాత పెన్షన్ పునరుద్ధరణ కోసం ఉద్యోగులు, ఉపాధ్యాయులు చేసిన పోరాటాలకు సీపీఎం మద్దతించింది.

# ప్రాంతీయ వైద్యశాలలో మంత్రి ఆకస్మిక తనిఖీలు

## అధికారుల తీరుపై డోలా ఆగ్రహం

ఒంఓగలు,జూలై13(ప్రజా మంటలు):
ప్రకాశం జిల్లా పొదిలి ప్రాంతీయ వైద్యశాలను సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అధికారులు, వైద్య సిబ్బంది తీరుపై ఆయన మండిపడ్డారు. ఆంధ్రప్రదేశ్ ఎన్నికలు ముగిసి నెల రోజులు గడిచినా ఆస్పత్రి ఆవరణలోని శిలాఫలకంపై ప్రభుత్వ రాజముద్ర ఏర్పాటు చేయకపోవడం, గత ముఖ్యమంత్రి జగన్, అప్పటి ఎమ్మెల్యే ఫొటోలు ప్రచురించడంపై మంత్రి డోలా ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వామిభక్తి ఇంకా పోలేదా అంటూ సంబంధిత అధికారులపై మండిపడ్డారు. శిలాఫలకంపై వెంటనే ఫొటోలు తొలగించాలని పనులు చేయించిన ఇంజినీర్లకు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ శిలాఫలకాలపై ఏపీ రాజముద్రతోపాటు ప్రొటోకాల్ ప్రకారం పేర్లు ముద్రించాలని అధికారులకు సూచించారు. అనంతరం ఆస్పత్రి రికార్డులను మంత్రి వీరాంజనేయస్వామి పరిశీలించారు. ఆస్పత్రి మొత్తం కలియ తిరిగి రోగులతో ఆప్యాయంగా మాట్లాడారు. వారికి అందుతున్న వైద్య సదుపాయాలపై ఆరా తీశారు. రాష్ట్రంలో డయేరియా, ఇతర సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందికి మంత్రి సూచించారు. సీజనల్ వ్యాధులపై రోగులకు అవగాహన కల్పించాలని, వైద్యం కోసం వచ్చే వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఆస్పత్రిలో ఎప్పటికప్పుడు మందులు, వైద్య పరికరాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని వైద్య సిబ్బందిని మంత్రి డోలా వీరాంజనేయస్వామి ఆదేశించారు.

# ఇంకా లభించని మైనర్ బాలిక డెడ్ బాడీ

## ముమ్మరంగా జల్లెడ పడుతున్న పోలీసులు

నంద్యాల,జూలై13 (ప్రజా మంటలు):
నంద్యాల జిల్లా ముచ్చుమర్రిలో అత్యాచారం, హత్యకు గురైన బాలిక ఘటన మిస్టరీగా మారింది. ఏడు రోజులైనా బాలిక డెడ్‌బాడీ ఆచూకీ దొరకడం లేదు. దాంతో.. బాలిక కోసం సెర్చింగ్ ఆపరేషన్స్ కొనసాగుతున్నాయి. ప్రధానంగా.. పగిడ్యాల మండలం మొత్తం జల్లెడ పడుతున్నారు . ఈ నెల 7న పార్కులో ఆడుకుంటున్న బాలికను ఎత్తుకెళ్లి అత్యాచారం చేసి చంపేశారు ముగ్గురు మైనర్లు. ఎవరికీ అనుమానం రాకుండా స్పాట్‌లో క్షుద్రపూజలు చేసినట్లు ఆనవాళ్లు క్రియేట్ చేశారు. ఈ ఘోరం జరిగిన రెండ్రోజుల తర్వాత ముగ్గురు మైనర్లను అదుపులోకి తీసుకున్నారు పోలీసులు. వాళ్లిచ్చిన సమాచారం మేరకు బాలిక డెడ్‌బాడీ కోసం మూడ్రోజులపాటు కాలువలో గాలించారు పోలీసులు.ఇదిలావుంటే.. ఏడు రోజులైనా బాలిక డెడ్‌బాడీ ఆచూకీ లభ్యం కాకపోవడంపై అనుమానాలు వ్యక్తమవుతు న్నాయి. పోలీసులకు నిందితులు తప్పుడు సమాచారం ఇచ్చారా?.. అనే ప్రశ్నలు తెరపైకి వస్తున్నాయి. ఈ క్రమంలోనే.. మరో ట్విస్ట్ నెలకొంది. కేసు దర్యాప్తులో భాగంగా.. మైనర్లతోపాటు వారి తల్లిదండ్రులను విచారించారు పోలీసులు. అయితే.. హత్య తర్వాత బాలికను కాలువలోకి తోసేశామని నిందితులు చెప్తుంటే.. వారి పేరెంట్స్ మాత్రం బాలికను శ్మశాన వాటికలో పాతిపెట్టారని చెప్పడం షాకిచ్చింది. ఇక.. నిందితుల పేరెంట్స్ చెప్పిన కోణంలోనే ముచ్చుమర్రితోపాటు.. కొణిదెల, వనములపాడు గ్రామాల్లోని శ్మశాన వాటికల్లో తనిఖీలు మొదలు పెట్టారు. అవసరమైతే పాతిపెట్టినట్లుగా అనుమానం వచ్చిన ప్రదేశాల్లో తవ్వకాలు చేపట్టాలని భావిస్తున్నారు పోలీసులు. ఇప్పటివరకూ కాలువలో గాలించిన పోలీసులు.. ఇప్పుడు బాలిక డెడ్‌బాడీ కోసం శ్మశానవాటికల్లో తనిఖీలు చేపట్టారు.

# కాంగ్రెస్ టిడిపికి తోక పార్టీనా

## నా విమర్శలు మీకు అలా కనిపించాయా

### వైసిపి తీరుపైనా, వార్తా కథనాలపైనా షర్మిల ఫైర్



విజయవాడ,జూలై13 (ప్రజా మంటలు):
పచ్చ కామెర్లోడికి లోకం అంతా పచ్చగా కనిపిస్తుందనే సామెతలా ఉంది వైసీపీ నేతల తీరు ఉందని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు. 'తల్లికి వందనం' ఉత్తర్వులపై వచ్చిన వార్తకు చంద్రబాబు సమాధానం చెప్పాలని తాము అడిగామన్నారు. అయితే బాబుకి కాంగ్రెస్ తోక పార్టీ అని ముడిపెట్టడం వైసీపీ నేతల అవగాహన రాహిత్యానికి నిదర్శనమని మండిపడ్డారు. ట్విట్టర్ ద్వారా వైసీపీ నేతల విమర్శలకు వైఎస్ షర్మిల కౌంటర్ ఇచ్చారు. వైసీపీ నేతలకు కళ్లుండి, వినడానికి చెవులు ఉండి, విజ్ఞత కలిగిన వాళ్లే అయితే తాము చెప్పింది ఏంటో ఒకటికి 10 సార్లు వినాలని హితవు పలికారు. 'తల్లికి వందనం' జీవో 29 క్లారిటీ లేదని, సాక్షి రాసిన వార్తకి వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అందరికీ పథకం వర్తింపజేయాలని తాము డిమాండ్ చేస్తే కూటమి ప్రభుత్వానికి కొమ్ము గాసినట్లు ఎలా అవుతుంది? అని ప్రశ్నించారు. మేము నిన్న ప్రెస్ మీట్ పెట్టి నిలదీశాం కాబట్టే 24 గంటలు దాటకుండా సర్కారు ప్రజలకు వివరణ ఇచ్చుకుంది. ప్రతిపక్షంగా తల్లుల పక్షాన మేము నిలబడితే కాంగ్రెస్ బాబుకి తోక పార్టీ ఎలా అవుతుందని ప్రశ్నించారు. 2019 ఎన్నికల కంటే ముందు జగన్ ఇంట్లో ఇద్దరు బిడ్డలకు ఇస్తామని చెప్పలేదా? ఆ నినాదంతో నేను రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారం చేయలేదా? అది మీరు నిలబెట్టుకున్నారా? నిలువునా మోసం చేశారా? అది ప్రజలు మీకిచ్చిన తీర్పే చెబుతోంది. ఆ రోజు నా చేత ఊరూరా, ప్రతిచోటా ప్రచారం చేయించడం నిజం కాదా? నేను వైసీపీ కోసం బై బై బాబు క్యాంపెయిన్ చేయడం ఎంత నిజమో అమ్మ ఒడి కింద ఇద్దరు బిడ్డలకు రూ.15000 చొప్పున, ప్రతి తల్లికి ఇస్తామని ప్రచారం చేయడం కూడా అంతే నిజం. మరి మీకు రూ.15000 ప్రతిబిడ్డకు ఇచ్చే ఉద్దేశమే లేకపోతే నా చేత ఎందుకు అలా ప్రచారం చేయించారు? మీరు కూడా ఎందుకు క్యాయిన్ చేశారు? సంపూర్ణ మద్యపాన నిషేధం, జలయజ్ఞం పూర్తి చేస్తాం, ప్రత్యేక హోదా సాధిస్తాం అని ఎందుకు క్యాంపెయిన్ చేయించారు? మీరు కూడా ఎందుకు క్యాంపెయిన్ చేశారు? బహిరంగ చర్చకు మీరు సిద్ధమా' అని షర్మిల సవాల్ విసిరారు.

# ఎపిలో భారీగా ఐపిఎస్‌ల బదిలీలు

## పలు జిల్లాలకు కొత్తగా ఎస్పీల నియామకం

అమరావతి,జూలై13 (ప్రజా మంటలు):
ఏపీలో ప్రభుత్వం భారీగా ఐపీఎస్‌లను బదిలీ చేసింది. మొత్తం 37 మంది ఐపీఎస్‌లను బదిలీ చేస్తూ సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు జీఓ ఆర్టీ నంబర్ 1252 జారీ చేశారు. పాలనలో ప్రక్షాళన తీసుకురావడానికి ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకున్నారు. ప్రభుత్వ యంత్రాంగం మీద పట్టు పెంచుకునే ప్రయత్నంలో భాగంగా ఈ బదిలీలు చేపట్టారు. చర్యల్లో భాగంగా ఇప్పటికే ఐపీఎస్, ఐఏఎస్ అధికారుల బదిలీలు జరిగిన విషయం తెలిసిందే. తాజాగా శనివారం 37 మంది ఐపీఎస్‌లను ఏపీ ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీ అయిన అధికారుల వివరాలిలా..ఉన్నాయి. కేవీ మహేశ్వరరెడ్డిని శ్రీకాకుళం జిల్లా ఎస్పీగా బదిలీ చేశారు. వకుల్ జిందాల్‌ను విజయనగరం జిల్లా ఎస్పీగా బదిలీ చేశారు. ఎం దీపికాను అనకాపల్లి ఎస్పీగా బదిలీ చేశారు. వి. రత్నను శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీగా బదిలీ చేశారు. ఎస్వీ మాధవ్ రెడ్డిని పార్వతీపురం ఎస్పీగా, విక్రాంత్ పాటిల్‌ను కాకినాడ జిల్లా ఎస్పీగా, ఏపీ ఎస్పీ కాకినాడ మూడో బెటాలియన్ కామాండెంట్‌గా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఎస్ సతీష్ కుమార్‌ను గుంటూరు జిల్లా ఎస్పీగా, అమిత్ బర్ధర్‌ను అల్లూరు సీతారామరాజు జిల్లా ఎస్పీగా, తుహిన్ సిన్హాను విశాఖపట్నం సిటీ డిప్యూటీ కమిషనర్ 2గా, డి. నరసింహా కిషోర్‌ను ఎస్పీ ఈస్ట్ గోదావరికి బదిలీ చేశారు. వి. విద్యాసాగర్ నాయుడును ఎస్పీగా అన్నమయ్య జిల్లాకు బదిలీ చేశారు. బి. కృష్ణారావును ఎస్పీగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు, ఆర్. గంగాధర్ రావును కృష్ణాజిల్లా ఎస్పీగా, అద్నాన్ నయీం అస్మీని ఎస్పీగా పశ్చిమ గోదావరి జల్లాకు, అజితా వేజెండ్లను విశాఖపట్నం డిప్యూటీ కమిషనర్ సిటీ కమిషనర్ ఆఫ్ పోలీసు వన్‌గా, కె. ప్రతాప్ శివకిషోర్‌ను ఎస్పీగా ఏలూరు జిల్లాకు, కె.శ్రీనివాసరావును పల్నాడు జిల్లా ఎస్పీగా,మల్లికా గార్గ్‌ను ఏపీ ఎస్పీ 5వ బెటాలియన్ విజయనగరంకు, ఏఆర్ దామోదర్‌ను ప్రకాశం జిల్లా ఎస్పీగా, జి. బింద్ మాదవ్‌ను కర్నూలు జిల్లా ఎస్పీగా జి.కృష్ణకాంత్‌ను నెల్లూరు జిల్లా ఎస్పీగా,అదిరాజ్ సింగ్ రాణాను నంద్యాల జిల్లా ఎస్పీగా, వి.హర్షవర్దన్ రాజును వైఎస్సార్ కడప జిల్లా ఎస్పీగా, కేవీ. మురళి కృష్ణను అనంతపురం ఎస్పీగా, గౌతమి శాలిని ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్ సీపీ లా అండ్ ఆర్డర్ వన్‌గా, ఎల్. సుబ్బరాయుడును తిరుపతి ఎస్పీగా, ఆయనకే ఎర్రచందనం టాస్క్‌ఫోర్స్ ఎస్పీగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. వి. గీతికాదేవిని ఇంటలిజెన్స్ అడ్మిన్ ఎస్పీగా, జీఆర్. రాధికాను, డీ. మేరి ప్రశాంతిని డీజీపీ ఆఫీసులో తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు రిపోర్ట్ చేయాలని ఆదేశించారు. కె. ఆరీఫ్ హఫీస్, కె. రఘువీరారెడ్డి, సిద్దార్ధ కౌశల్, సుమిత్ సునీల్, పీ. జగదీష్, ఎస్ శ్రీధర్, ఎం. సత్తిబాబులను తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు డీజీపీ ఆఫీసులో రిపోర్ట్ చేయాలని ఆదేశం ఇచ్చారు. ఈ మేరకు సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు.

# దుబారా పథకాలకు చెక్ పెట్టాల్సిందే !

అప్పులు చేసి అభివృద్ధి చేస్తున్నామని చెప్పిన గత పాలకుల ధోరణి కారణంగా ..ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అప్పులకుప్పగా మారింది. విభజన వల్ల జరిగిందిదే. విభజన వల్ల రెండు తెలుగు రాష్ట్రాలను కోలుకోకుండా చేసిన ఘనత కెసిఆర్, జగన్‌లకే దక్కుతుంది. ఈ ఇద్దరి కారణంగా విభజన లక్ష్యం వెనక్కి పోయింది. ఇద్దరూ గోబెల్స్‌ను మించి అభివృద్ధి పేరుతో అతిగా ప్రచారం చేశారు. ఎపిలో కనీసం 14.70 లక్షల కోట్లు అప్పుపెట్టి పోయారు జగన్ మహాశయులు. తెలంగాణలో కూడా ఏడులక్షల కోట్లను అప్పుగా పెట్టి పోయారు మరో మహాశయుడు కెసిఆర్. ఇద్దరూ ఇద్దరే అన్నట్లుగా పాలన సాగించారు. అప్పులనుచి ఇప్పటి కిప్పుడు బయటపడడం సాధ్యం కాదు. దీనికి కేంద్రంలోని బిజెపి కూడా ఓ కారణం. అప్పులకుప్పగా రాష్ట్రాలు మారుతున్నా చోద్యం చూసిన మోడీ ప్రభుత్వం..ఇప్పుడు నీతి వాక్యాలు పలుకుతోంది. తెలంగాణలో అయితే బిజెపి నేతలకు వేరే పనేమి లేనట్లుగా విమర్శలతో కాలయాపన చేస్తున్నారు. కేంద్రంలో అంతా బ్రహ్మాండంగా చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటూ కాలం గడిపేస్తున్నారు. అప్పులు చేయకుండా రాష్ట్రాలను కట్టడి చేయడంలో పూర్తిగా విఫలం అయ్యారు. ఇలా పాలకులు ఇష్టానుసారం అప్పులు చేసి వెళితే దాని బాధ్యత ఎవరిదన్న చర్చ చేయాలి. రైతుబంధు విషయంలో ఇప్పుడిప్పుడే తెలంగాణ ప్రభుత్వం సరైన అడుగులు వేస్తోంది. అర్హులకే ఇవ్వడంతో పాటు, గతంలో అప్పనంగా రైతుబంధు సాయం పొందిన వారి జాబితాను సిద్ధం చేస్తోంది. దాదాపు 25వేల కోట్లు వృధా అయినట్లు మంత్రి తుమ్మల నాగేశ్వర రావు చెబుతున్నారు. ఇలాంటి దుబారాకు సంబంధించి నిక్కచ్చిగా వ్యవహరిం చాల్సిందే. ఎందుకంటే ఆస్తుల మాట ఎలా ఉన్నా ఏటేటా రాష్ట్రాల్లో అప్పుల మూట పెరుగుతోంది.

కొత్త కొత్త పథకాలతో ప్రజలకు దోచిపెడుతూ దానకర్ణుడిలా గొప్పలు చేసామని తెలుగు వల్లభులు కెసిఆర్, జగన్‌లు చాటుకున్నారు. చేతికి ఎముక లేదన్నట్లుగా పథకాలతో ఖజానాను ఊడ్చేసారు. ఇదంతా అభివృద్ధిగా చూపుతూ..దేశమంతా ఇదే పాటించాలన్న డిమాండ్‌ను పెట్టారు. కిలో రూపాయి బియ్యం పక్కదారి పడుతున్నా..కొత్తగా వచ్చిన తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి, ఎపి సిఎం చంద్రబాబులకు పట్టడం లేదు. ఎన్ని రేషన్ కార్డులు ఉన్నాయి..ఎంతమంది పేదలు ఉన్నారు..ఎంతమంది కిలో బియ్యం వాడుతు న్నారన్నది గమనించడం లేదు. బియ్యం పక్కదారి పట్టి అమ్ముకుంటున్నా పట్టించుకోవడం లేదు. రూపాయి కే కిలో బియ్యం అన్నది అర్థం లేని పథకంగా ఇప్పటికే గుర్తించాల్సింది. అయినా దానిని సమీక్షించడం లేదు. ఇలాంటి పథకాలు గుదిబండగా మారుతున్నాయి. ఓ రకంగా చెప్పాలంటే దళారీలకు దందాలు చేసే పథకంగా మారింది. ఉచిత విద్యుత్ కూడా ఇప్పుడు ఆందోళనలకు కారణం అవుతోంది. నిజానికి రైతులకు ఎంత ఉచిత విద్యుత్ అవసరమో లెక్కలేదు. ఎవరికి ఎంత పొలం ఉంది..వారికి ఎంత విద్యుత్ అసవరం.. వారు ఏ పంటలు పండిస్తున్నారో లెక్కలు తీయాలి. ఉచిత విద్యుత్ పొందుతున్న వారిలో ఎందరు పంటలు పండిస్తున్నారు.. ఏ పంటలు పండిస్తున్నారు..అన్న లెక్కలు కూడా లేవు. కొందరు ఇతరత్రా పనులకు ఉచిత విద్యుత్‌ను ఉపయోగిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. నిజానికి ఉచిత విద్యుత్‌ను కూడా లెక్కగట్టి ఇవ్వాలి. ఏ పంట పండిస్తారో చూడాలి. ప్రజలు పన్నుల రూపంలో కట్టిన డబ్బులతో విద్యుత్ కొని ఇస్తున్న ప్పుడు దానికి లెక్కా పత్రం ఉండాలి. ప్రజలను ఆదుకోవడం వేరు..ఓటు బ్యాంక్ రాజకీయాల కోసం పథకాలను అమలు చేయడం వేరన్న పద్దతిలో పాలన సాగాలి. రైతుబంధు కావచ్చు...ఇతర పథకాలు కావచ్చు..దుబారాను అరికట్టాలి.దూరదృష్టి లేకుండా పథకాల పేరుతో దుబారా చేస్తే నష్టపోయేది రాష్ట్రం.. ప్రజలే అని గుర్తించాలి. ముఖ్యంగా ఉభయ తెలుగు రాష్ట్ర వల్లభులు దీనిపై పాఠాలు నేర్చుకోవాలి. జీతాలు సకాలంలో ఇవ్వలేక, అభివృద్ధి పనులు చేపట్టలేక, ఉన్నది ఉచితంగా దోచిపెడుతూ తామేదో ఘనకార్యం చేసామనుకుంటున్న కెసిఆర్, జగన్‌లు కళ్లు తెరిపించాలి. అసవరమైతే అందుకు వారిని బాధ్యతులను చేయాలి. చేసిన పఅ÷–పులకు శిక్షలు పడేలా చేయాలి. ఇకముందు రాజకీయ పార్టీలు, నేతలు ఇలా బాధ్యతా రహితంగా వ్యవహరించకుండా కట్టడి చేయాలి. ఇప్పటికైనా పథకాల కోసం కొత్తగా డబ్బుల వేట మొదలు పెట్టడం, అప్పులు చేయడం సరైనపని కాదని పాలకులు గుర్తించాలి. ఉన్న అప్పులను తీర్చడమెలా అన్నది పక్కన పెట్టి కొత్త అపపులు చేయడమెలా అన్నదానిపైనా పాలకులు దృష్టి పెట్టడం దారుణం కాక మరోటి కాదు. పాలన అంటే పంచిపెట్టడం కాదని గుర్తించాలి. నగదు బదిలీలతో ప్రజలను మచ్చిక చేసుకుని ఓటు బ్యాంకు రాజకీయాలు చేసే పద్దతులు ఇకనుంచి పోవాలి. మరీ ముఖ్యంగా దుబారా పథకాలపై సమీక్షించాలి. ప్రజలు కూడా దోచిపెట్టినంత కాలం తింటారు. ఇబ్బడి ముబ్బడిగా పోటీపడి కొనసాగించిన ఉచిత పథకాలను రద్దు చేయాలి. రైతుబంధు, రైతు రుణమాఫీలు, ఉచిత గొర్రెల పథకం, దళితబంధు వంటి పథకాల ద్వారా లక్షల కోట్లు దుర్వినియోగం అయ్యాయి. విపక్షాలు కూడా విమర్శలు మాని ఈ పథకాలపై చర్చించి దుబారాను అరికట్టడానికి సహకరించాలి. మంచి సూచనలు ఇవ్వాలి. లేకుంటే వారు కూడా ఇందుకు బాధ్యులు కాగలరు. ఒక్కో పథకంలో ఎంతమంది పేదలు, అందులో అర్హులు ఉన్నారో లెక్కగట్టాలి. ప్రచారార్భాటాలు కాకుండా ప్రజలు తమంతగా తాము బాగు పడ్డామని చెప్పగలిగినప్పుడే సుపరిపాలన అందించిన వారం అవుతాం. ప్రజల కష్టాలను కొంతయినా తగ్గించగలిగే నిర్ణయాలు మాత్రమే కావాలి. ప్రజలకునేరుగా డబ్బులు పందేరం అన్నది వారిని సోమరులను తయారు చేసే ప్రయత్నం మాత్రమే కాగలదు. బంగారు పళ్లెంలో అన్నం పెట్టాలని ఎవరూ కోరుకోవడం లేదు. అన్నం తినగలిగేలా, గౌరవంగా బతికేలా వారి జీవితాలకు అడ్డం పడకుండా నిర్ణయాలు తీసుకుంటే అదే మేలు. అప్పుడే ప్రజలు స్వాగతిస్తారు. ఎసి గదుల్లో కూర్చుని నిర్ణయాలు చేయడం..అవి ప్రజలకు చేరుతున్నాయో లేదో గమనించక పోవడం సరికాదు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే విధంగా చేసేందుకు అవసరమైన కఠిన నిర్ణయాలు తీసుకుంటే మంచిది. అంతేగానీ కులాలు,మతాలు పేరుతో విభజించి పథకాలు అమలు చేయడం సరికాదు. బొక్కసం వెక్కిరించేలా చేయడం వల్ల..అప్పులు చేయడం వల్ల భవిష్యత్ తరానికి కోలుకోలేని దెబ్బ తగలగదని గుర్తించాలి. ఉచిత పథకాలు దురదను గోకినంత హాయిగా ఉంటుంది. కానీ తరవాత వ్రణంగా మారుతందని గుర్తించాలి.




## జగమెరిగిన నాసిక

అదొక సంచలన వార్త.మేధావులకు, రాజనీతిజ్ఞులకు వివాదాలు రేకెత్తిస్తున్న నాసిక!ప్రపంచ ప్రఖ్యాతి చెందిన నాసిక. ఈ నాసిక కథనే నేనిక్కడ చెప్తుంది.

ఈ కథ మొదలయ్యేటప్పటికి ప్రపంచమంతా ఎరిగిన ముక్కుగల మహానుభావుడి వయసు ఇరవై నాలుగేళ్లు. ఈ ఇరవైనాలుగేళ్లుగా ఇతను ఎవరికీ తెలియదు.

ఇరవైనాలుగేళ్ళు వస్తూనే ఎవరికైనా గుర్తింపు వస్తుందా? ఏమో? ఎవరికి తెలుసు? చాలామంది జీవితాల్లో ఇరవైనాలుగోఏడు ప్రాముఖ్యం వహించిందని తెలుస్తూంది. చరిత్ర విద్యార్థులకు ఇందులో కొత్తేమీ లేదు.

మన కథానాయకుడు ఒక వంటవాడు. ప్రత్యేకించి తెలివైన వాడు కాదు, కనీసం చదవడం, రాయడం కూడా తెలియదు. వంటిల్లే సర్వస్వం.దాని బయట ఏం జరుగుతుందో అతనికి తెలీదు. ఆ అవసరం కూడా అతనికి లేదు. చాలినంత తినడం, ఎంత ఎక్కువ వీలైతే ఎంత ఎక్కువ నిద్ర పోవడం, నశ్యం పీల్చడం,పని.. ఇదే అతని దినచర్య.

పాపం అతనికి నెలల పేర్లు కూడా తెలీవు. జీతమిచ్చే సమయానికి తల్లి వచ్చి తీసుకుంటుంది.అతడు నశ్యం అడుగుతాడని తెలిసి ముందే తీసుకువస్తుంది వెంట. ఈ ఇరవై నాలుగేళ్లు అతను చాలా తఅప్తిగా జీవించాడు. ఇంతలో జరిగింది ఈ వింత!

ఉన్నట్టుండి మన హీరోగారి ముక్కు పెరిగిపోసాగింది. నోటిమీదుగా, చుబుకం దగ్గరకు చేరింది.రోజుకింత చొప్పున పెరిగిపోతూనే ఉంది. దాచడానికి వీల్లేదే. నెల రోజులకే అది బొడ్డును తాకింది. ముక్కువల్ల అతనికేం సమస్యా లేదు. అతడు ఎప్పటిలానే అదే ముక్కుతో ఊపిరీ నశ్యమూ పీలుస్తూనే ఉన్నాడు.రకరకాల వాసనలు పసిగడుతూనే ఉన్నాడు. అతనికి ఇబ్బంది ముక్కువల్ల లేకున్నా!ఉద్యోగానికి మాత్రం ఎసరు పెట్టింది ఈ ముక్కే.. ఎందుకని!


ఈ కథానాయకుడి ముక్కుబాధలన్నీ పాపం అతని యజమాని,ఆ ఇంట్లోవాళ్ళూ ఎదుర్కోవాల్సి వచ్చింది. ఒక పగలని, రాత్రనీ లేకుండా ముక్కు హీరో దర్శనార్థమై జనాలు రావడం వచ్చిన వాళ్ళు ఫొటోలూ గట్రా తీసుకోవడమూ, విలేకరులు వీళ్ళందరితో ఆ ఇంటివాళ్ళకి తలనొప్పిగా తయారైంది. వచ్చిన వాళ్ళలో హస్తలాఘవం గలవాళ్ళు ఆ ఇంట్లో చిన్న చిన్న వస్తువులు పట్టుకుపోవడం కూడా జరిగేది. ఈ పరిస్థితుల్లో ఉద్యోగం ఊడింది.

ఇది అన్యాయమనీ అతన్ని పనిలోకి తీసుకోండని అతని తరఫున ఎవరూ మాట్లాడలేదు.ఈ అన్యాయాన్ని రాజకీయ పార్టీలు చూడనట్లు ఊరుకున్నాయి. 'ఇతన్ని ఎందుకు తీసుకోరు'అనే ప్రశ్న ఏ మానవతావాది వేయలేదు.

తన గుడిసెముందు ఆకలితో కూర్చున్న మన హీరో వంటమనిషికి ఒక విషయం బాగా అర్థమైంది.తన ముక్కు ఒక గొప్ప ఆకర్షణగా మారిందని.

దూరదూర ప్రాంతాలనుండి వచ్చి ఈ ముక్కును చూసి ఇంకా కొంతమంది ఊరుకోక దాన్ని తాకి,చూచి ముచ్చట పడుతున్నారు. కానీ.. ఒక్కళ్లంటే. ఒక్కళ్ళైనా అతన్ని ఇవ్వాళ అన్నం తిన్నవా అని అడిగిన వాళ్ళుంటే ఒట్టు. చిటికెడు నశ్యం కొందామంటే గుడిసెలో చిల్లిగవ్వ లేదు.అతనేమ్ క్రూరమఅగమా పస్తు పెట్టడానికి?మూర్ఖుడైతే కావచ్చుగాని, అతనూ మామూలు మనిషే.ఇంక అతను ఉండబట్టలేక అడిగాడు తన తల్లిని పక్కగా తీసికెళ్లి మెల్లగా "అమ్మా వీళ్ళందరినీ బయటకు పంపి తలుపు మూసేయవే"

ఆ తల్లి అలాగే చేసింది. అంతే ఆ రోజు నుండి వాళ్ళ ఇంటికి అదఅష్టం పట్టుకొంది. కొడుకు ముక్కు చూడ్డానికి జనాలు తల్లికి కానుకలియ్యడం ప్రారంభమైంది.ఇది అన్యాయం అని కొంతమంది ప్రభుత్వానికి చెప్పినా ఏమీ పట్టించుకున్న



జాడలు లేవు. అందరూ కలిసి ఇదేదో అంతర్జాతీయ సమస్య అయినట్లు,ప్రభుత్వానికెంతో అన్యాయమైతున్నట్టు,తిరుగుబాటుదార్లుగా తయారైనారు. ముక్కా!మజాకా!ముక్కు మీద రాబడి అబ్బో!రోజురోజుకీ ఎక్కువైపోతోంది. ఇంక చెప్పేదేముంది. ఆ బీద వంటవాడు ఆరు సంవత్సరాల్లో కోటీశ్వరుడయ్యాడు.

ఇంకా ఉంది మన నాయకుడి కథ. మూడు సినిమాల్లో నటించాడా!లక్షలాది ప్రేక్షకులు చూసి తరించారా!ఆరుగురు కవులు 'మానవ జలాంతర్గామి'అని మహా కావ్యాలు రాయడమూ,తొమ్మిదిమంది ప్రసిద్ధ రచయితలు ఇతగాడి పొడుగాటి ముక్కుపై అందమైన జీవితచరిత్రలను లిఖించడమూ వీళ్లంతా కీర్తికాంచనాలు సంపాదించడమూ.

ఇతగాడి దర్శనార్థం వచ్చేవారికోసం ఒక విశ్రాంతి గఅహమూ వాళ్లకు భోజనవసతీ, కొద్దిగా నశ్యమూ ఇవన్నీ ఏర్పాటు చేశారు. వినండి ఇంకా అతని వైభవం.ఇద్దరు అందమైన,ప్రతిభావంతమైన ఆడ సెక్రెటరీలు చేరారు.ఇద్దరూ అతన్ని ఆరాధించేవారే.ఒక పురుషుడిని ఇద్దరు అందగత్తెలు ప్రేమిస్తే ఇక కష్టాలు రాక తప్పవు గదా!

ఈ ఇద్దరు అందమైన ఆడసెక్రెటరీలే గాకుండా మన ముక్కువీరుడ్ని ఎందరెందరో ఇష్టపడుతూనే ఉన్నారు. బొడ్డుదాకా విస్తరించిన ముక్కు అతని ఉదాత్తతకు తార్కాణమని భావించారు. ప్రపంచ వ్యవహారాలపై కూడా ఈ నాసికాగ్రణి అభిప్రాయాలు ప్రకటించేవాడు. పత్రికలు వాటిని ప్రచురించేవి.

"గంటకు పదివేలమైళ్ళ వేగంతో వెళ్లే విమానాన్నికనుగొన్నారు దీనిపై పెద్దముక్కు గలాయన ఈ రకంగా వ్యాఖ్యానించారు." అని.మరణించిన వార్ని గూర్చి అతన్ని అభిప్రాయాలడిగేవారు ప్రచురించేవారు. ప్రపంచంలో కెల్లా అత్యంత ఎత్తైన పర్వత శిఖరం అధిరోహించారన్న వార్త రాగానే ప్రజలు పెద్దముక్కు గలాయన దీనిగూర్చి ఏమంటారు? అని అడిగారు.

ఏదైనా సంఘటన గూర్చి అతను వ్యాఖ్యానించకపోతే...... ఫ్చ్.. అది అమూల్యమైన విషయమన్నమాట. అతను అన్నింటిమీదా అభిప్రాయం ప్రకటించాల్సిందే.కళలూ, వాణిజ్యం, మ్యాజిక్,ఫోటోగ్రఫీ,ఆర్ట్,ప్రింటింగ్ ప్రెస్,నవలారచన,మరణాంతరజీవితం, వార్తాపత్రికలూ,వర్తకము ఇంకా అన్నీ...

ఈ సమయంలోనే ఈ పెద్దముక్కుమనిషిని బంధించటానికి కుట్రలు జరిగాయి. భౌతిక నిర్బంధం ఈ ప్రపంచానికి కొత్తగాదు గదా! ప్రపంచ చరిత్ర నిండా విజయాలు, స్వాధీనపర్చికోవడాలు ఇవే కదా!

స్వాధీనపర్చుకోవడం అంటే ఏమిటి? ఉదాహరణకు మీరు బంజరు భూమిలో కొబ్బరి మొలక నాటారు. నీళ్లు పోసి,ఎరువు వేసి,చుట్టూకంచెవేసి దాన్ని పెంచారు. కొన్నేళ్ల తర్వాత అది కాయ కాసింది.కొబ్బరి చెట్టుకు బోండాలన్నీ భారంగా వేలాడుతున్నాయి. అప్పుడు ఆ తోటను మరెవరో స్వాధీనం చేసుకున్నారు.మన ముక్కాయన పని ఇలాగే అయింది. ప్రభుత్వం అతన్ని ఎలాగో లంగదీసుకొని అతని పేరు చెప్పుకొని ఎన్నికల్లో గెలవాలని చూస్తోంది.

ఈ పనిలో భాగంగానే గవర్నమెంటు అతణ్ని 'నాసికాగ్రణి' బిరుదునిచ్చి సత్కరించింది. రాష్ట్రపతి స్వయంగా బంగారు పతకాన్ని అతని మెడనలంకరించి ముక్కుని ముద్దుగా తట్టాడు కూడా.

ఇదంతా డాక్యుమెంటరీగా సినిమా థియేటర్లలో న్యూస్ రీల్ లో ప్రదర్శించారు కూడా. ఇక మొదలైంది రాజకీయ పార్టీల సందడి.ప్రజా పోరాటానికి అతను నాయకత్వం వహించాలన్నారు.కామ్రేడ్ పెద్దముక్కాయనకు జిందాబాద్ అన్నారు.

ఇప్పుడు మరో చిక్కు సమస్య నాసికాగ్రణి కి పట్టుకొంది. అన్ని పార్టీలవాళ్ళు మా పార్టీలోనే చేరమని వత్తిడి చేస్తున్నారు.

ముక్కు వీరుడు పాపం అలిసి పోయి ఉన్నాడు. నేను ఏ పార్టీలోనూ చేరనని చెప్తే వినిపించుకోరే.నన్ను ఇష్టపడితే మా పార్టీ లో చేరండి అందొక సెక్రెటరీ.ఇక సెక్రెటరీ అవసరం లేదు ఎందులోనూ చేరనక్కరలేదని చెప్తుంది.

ఈలోగా స్థానిక రాజకీయ నాయకుల్లో ఒకరు తెలివిలో మించిపోయాడు.మా పార్టీపేరే 'ముక్కువీరుడి'పార్టీ.ఇది ప్రజల కోసమే పెట్టబడిన ప్రజల పార్టీ అన్నాడు.

ఈ సంగతి ఇతర పార్టీలవాళ్ళకి మింగుడు పడలేక అతని సెక్రెటరీల్లో ఒకావిణ్ణి పట్టుకొని 'ముక్కుమనిషి లేదు,ఏమీ లేదు! ఇదంతా ఒక పెద్ద మోసం! దగా! నిజమేమిటో నేను చెప్తాను. అసలతనికి అంత పెద్ద ముక్కు లేదు. అది రబ్బరు ముక్కు' అంటూ చెప్పించారు.

తెల్లారేసరికి వార్తాపత్రికలన్నీ ఈ విషయం తమ మొదటి పేజీల్లో ప్రచురించాయి. గొర్రెదాటు జనాలంతా వెంటనే కోపోద్రిక్తులై కేబుల్స్,ఫోనుకాల్స్,ఉత్తరాలు.... ఒహ్హో ప్రపంచం నలుమూలలనుండి వచ్చిపడ్డాయి.

ముక్కువీరుడి పార్టీ డౌన్–డౌన్...విప్లవం వర్ధిల్లాలి!నినాదాలు దేశాన్నంతా కుదిపేశాయి.

ముక్కువీరుడు పార్టీ వ్యతిరేకులు రబ్బరు ముక్కు ప్రకటనకు వ్యతిరేకంగా ఇప్పించడం జరిగింది లెండి!'పౌరులారా!ఆమె చెప్పిందంతా అబద్ధం.ఆమెని ప్రేమించలేదని ఆమెకి ముక్కు హీరోగారిపై కోపం.అతణ్ణి లంగదీసుకొని డబ్బూ,పేరూ,వస్తాయని ఆశపడి ఇంతా చేసింది. ఆమె సోదరుడొక ప్రతిపక్ష సభ్యుడు. నేనే అసలైన ముక్కు హీరో అభిమానిని. నాకు తెలుసు ఆ ముక్కు నిజమైందే. రబ్బరుది కానేకాదు. నా గుండె కొట్టుకోవడం ఎంత నిజమో ఇదీ అంతే నిజం.ఈ సమయంలో అతని వద్ద ఉన్నవాళ్ళే నిజమైన పార్టీ మెంబర్లు. వీళ్ళకి ప్రజల అభివఅద్ధి తప్పించి వేరే ధ్యాస లేనేలేదు.విప్లవం వర్ధిల్లాలి'.

ప్రజలకీ మంచి కుతూహలంగానే ఉన్నట్టుంది.ఏదో జరగబోతోంది. ముక్కాయన గారికి వ్యతిరేకులంతా ప్రభుత్వాన్ని తిట్టడమే పనిగా పెట్టుకొన్నట్టుంది. "మిమ్మల్ని తప్పుదోవ పట్టిచ్చిన వాళ్ళకి బిరుదులిచ్చి మిమ్మల్ని కించపరుస్తుంది ఈ ప్రభుత్వం" అంటూ జనాల్ని నమ్మించాలని విశ్వప్రయత్నం చేశారు.

"దేశ ప్రయోజనాలకే హాని కలిగించిన రాష్ట్రపతి రాజీనామా చేయాలి,మంత్రివర్గం రాజీనామా చేయాలి,రబ్బరు ముక్కుతో ఇంతకాలం నమ్మించి వ్యక్తిని చంపేయాలి".

రాష్ట్రపతి కోపంతో మన పొడుగు ముక్కు వ్యక్తిని అరెస్టు చేయించాడు.ఆ తర్వాత కొంతకాలం అతని విశేషాలు,వార్తలు లేవు. ఉరుములేని పిడుగులా మళ్లీ కొత్త వార్త. దాదాపు అందరూ ముక్కువీరుడిని మర్చిపోయిన సమయంలో రాష్ట్రపతి ప్రకటనబీ–"మార్చి 9 న ముక్కు కథానాయకుడిపై విచారణ జరుగుతుంది. 48 దేశాల డాక్టర్లు అతణ్ణి పరీక్ష చేస్తారు. పత్రికా విలేకరులు ప్రపంచం నలుమూలల నుండి ఈ తతంగం వీక్షిస్తారు.ప్రపంచము మొత్తం దీన్ని తిలకించేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. దయచేసి ప్రజలంతా ఈ కార్యక్రమానికి తగిన శాంతి,సహకారం అందజేయగలరు".

ప్రజలు శాంతిగా ఉంటారా?పెద్ద సంఖ్యలో ప్రధాన నగరానికి విచ్చేశారు. ఇంకేం బస్సుదహనాలు,పోలీస్ స్టేషన్ లు పేల్చివేతలు,ప్రభుత్వ ఆఫీసులు నాశనం చేయడం,మతకల్లోలాలు,పాపం లెక్కలేనంత మంది మరణించారు.

చిట్టచివరికి 9 మార్చి రాష్ట్రపతి భవనంలో ఇసుక వేస్తే రాయాలని జనం,హోరెత్తించే మైకులు,"ప్రజలంతా నిశ్శబ్దంగా ఉండండి.ఇప్పుడే ముక్కు పరీక్షించడం ప్రారంభం కాబోతోంది".

రాష్ట్రపతి,అతని మంత్రివర్గ అనుచరులూ అంతా వెంట రాగా డాక్టర్ల బఅందం ముక్కుమనిషి దగ్గరగా వచ్చింది.

ఒక వైద్యుడు ముక్కుమనిషి నాసికా రంధ్రాలని మూసివేశాడు.పాపం అతను ఊపిరి పీల్చుకోవడానికి నోరు పెద్దగా తెరిచాడు. ఇంకొక వైద్య శిఖామణి అతని ముక్కు చివరన సూదితో టక్కున పొడిచాడు. ఆశ్చర్యం! ఒక చుక్క రక్తం ముక్కు చివరన మెరుస్తోంది.

డాక్టర్లంతా ఏకగ్రీవంగా ప్రకటించారు. "ఈ ముక్కు నిజమైన ముక్కే రబ్బరు ముక్కు కాదు".అతని సెక్రెటరీ అతడి ముక్కుపై ముద్దిచ్చింది.

ప్రజలంతా పెద్దపెట్టున హర్షధ్వానాలు చేశారు. "ముక్కు వీరుడు కలకాలం జీవించాలి.అతని పార్టీ కలకాలం జీవించాలి"

ఇది విన్న రాష్ట్రపతి మనసులో రాజకీయ మెరుపు మెరిసి అతణ్ని పార్లమెంట్ మెంబరుగా ప్రతిపాదిస్తున్నానని చెప్పగానే ప్రజలంతా మళ్లీ జయజయధ్వానాలు చేస్తారు.

మూడు విశ్వవిద్యాలయాలు అతనికి గౌరవ డాక్టరేట్ ఇచ్చి సత్కరించడమూ జరిగింది. యధా రాజా!తథా ప్రజా! రాజు నంది అంటే నంది,పంది అంటే పంది.

కానీ ముక్కువీరుడి సభ్యత్వం లేని పార్టీలన్నీ సమైక్య సంఘంగా ఏర్పడి ఇలా ప్రకటించాయి....."ఈ మంత్రివర్గం రాజీనామా చేయాలి!ఇది ప్రజలను మోసం చెయ్యడమే.అతనిది రబ్బరుముక్కే".

మళ్లీ ఇలా అసత్య ప్రచారం ప్రారంభమైంది చూడండి.అనవసరంగా తికమక కలగదా! పాపం ఏ మేధావి అయినా ఈ పరిస్థితుల్లో ఏం చేయగలడు.

**– డా. బి.అనసూయ.**
**నిజామాబాద్ 99898 22494**
**(ఈ కథ మలయాళ రచయిత వైక్కమ్ ముహమ్మద్ బషీర్ రచన అయిన 'విశ్వ విఖ్యాతమాయమూక్కు'. కు తెలుగు సేత)**

## వ్యాసకర్తలకు వినతి

**రాజకీయ, ఆర్థిక, సామాజిక అంశాలపై వ్యాసాలు పంపేవారు మీ వ్యాసాలను వీలైనత క్లుప్తంగా, వివరణాత్మకంగా, 350-400 ల పదాలకు పరిమితం అయి ఉండేలా చూడండి. పెద్ద వ్యాసాలను పరిశీలించనడం సాధ్యం కాకపోవచ్చని గ్రహించగలరు. వర్డ్ డాక్యుమెంట్, లేదా ఓపెన్ ఫైల్ లో, ఈ మెయిల్ కు మాత్రమే పంపగలరు.**

mantalukathalu@gmail.com

**-ఎడిటర్**

## కవిత్వం

### పాలిట్రిక్స్

పదేళ్ల పరిపాలన
ట్రైలర్ మాత్రమేనట,
ముందుంది అసలు
సిసలు సినిమానట !

ఆర్థికంగా పుంజుకున్నా
అప్పులకే సరిపోవు,
పేదల సంక్షేమం
పేరుకే ఉండిపోవు !

**–న్యాలకంటి నారాయణ**
**9346200066**



# అనారోగ్యంతో బాధపడుతున్న బాధితురాలికి ఆర్థిక సాయం

**అందజేసిన జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ దావ వసంత**

జగిత్యాల జులై 13 (ప్రజామంటలు):

జగిత్యాల పట్టణ ముత్యాల పోచమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అనంతరం జగిత్యాల జిల్లా మున్నూరుకాపు సంఘం మరియు ప్రజ్ఞా మున్నూరుకాపు ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణ 33వ వార్డ్ కు చెందిన సమిండ్ల భూలక్ష్మి గత కొంతకాలంగ అనారోగ్యంతో బాధపడుతూండగా వైద్య సహాయం నిమ్మిత్తం జిల్లా మరియు పట్టణ సంఘం వారితో కలిసి ఆర్థిక సాయంతో పాటు రైస్ బ్యాగ్ ను అందజేసిన జిల్లా పరిషత్ తొలి చైర్ పర్సన్ దావ వసంతసురేష్. బడుగు బలహీనర్గాల అభివృద్ధికి తన వంతు సహకారం ఎప్పుడు ఉంటదని,ఇలాంటి సేవ కార్యక్రమాలు సంఘం ఆధ్వర్యంలో మరిన్ని చేపట్టాలని సంఘం నాయకులను దావ వసంతసురేష్ కోరారు. ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం జిల్లా అధ్యక్షులు వొద్నాల రాజశేఖర్, ప్రజ్ఞ వండర్ కాపు యువజన సంఘం అధ్యక్షులు గంగం (మెకానిక్) రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి పుప్పాల గంగాధర్,మున్నూరుకాపు సంఘం జిల్లా నాయకులు తంగెళ్ల రమేష్, కొలగాని మధుసూదన్, లైశెట్టి వెంకట్, వరద శ్రీనివాస్,తీ గల సూర్యప్రసాద్,అయ్యోరి సుధాకర్, వొద్నాల రమేష్, చిట్ల శ్రీనివాస్, జంగిలి చంద్రమౌళి, సమీండ్ల చిరంజీవి, దొనకంటి కిరణ్,నీలి ప్రతాప్,సర్వ దేవేందర్,మాసం రమేష్,పిట్ట రాజన్న, గాండ్ల శంకర్, గుగ్గిలపు వెంకటి, చిట్ల రవీందర్, అనంతుల పోషాలు, గంగం రమేష్ మరియు మున్నురుకాపు కులబాంధవులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టరేట్ అందుకున్న జగిత్యాల జిల్లా వాసి నక్కరాజు




**రాజును అభినందించిన ట్రస్మా జిల్లా అధ్యక్షులు శ్రీధర్ రావు**

జగిత్యాల జులై 13 (ప్రజామంటలు):

బుగ్గారం మండల కేంద్రానికి చెందిన ఆధ్యాత్మిక వేత్త, విద్యావేత్త నక్క రాజు డాక్టరేట్ అందుకున్నారు. తెలంగాణ సరస్వతి పరిషత్ ఆడిటోరియం హైదరాబాదులో ఆసియా ఇంటర్నేషనల్ రీసర్చ్ యూనివర్సిటీ నుండి విద్య, ఆధ్యాత్మిక రంగాలలో చేసిన సేవలను గుర్తించి నక్క రాజు కు డాక్టరేట్ అందించారు. డాక్టర్ అవార్డు గ్రహీత శ్రీ గ్లోబల్ హై స్కూల్ బుగ్గారం కరస్పాండెంట్ నక్క రాజును ట్రస్మా జగిత్యాల జిల్లా అధ్యక్షులు బోయినిపెల్లి శ్రీధర్ రావు అభినందించారు. సందర్భంగా శ్రీధర్ రావు మాట్లాడుతూ.... నక్క రాజు డాక్టరేట్ అందుకోవడం బుగ్గారం మండలానికె కాకుండా జగిత్యాల జిల్లాకే గర్వకారణమని అన్నారు. జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ల యూనియన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు గడ్డం రమేష్, విద్యావంతులు, మేధావులు, మిత్రులు అభినందించారు.

# సనాతన ధర్మ పరిరక్షణ పై చర్చాగోష్టి

**పాల్గొన్న వీహెచ్పీ, ఆర్ఎస్ఎస్, ఆర్య సమాజ్ ప్రతినిధులు సమావేశంలో పలు తీర్మాణాలు**

సికింద్రాబాద్ జూలై 13 (ప్రజామంటలు):

సనాతన ధర్మ పరిరక్షణ, గుళ్ళు, ఆర్య సమాజముల ప్రస్థుత పాత్ర అనే అంశంపై శనివారం బౌద్ధనగర్ డివిజన్ లోని రామాలయంలో చర్చాగోష్టి నిర్వహించారు. విశ్వహిందూ పరిషత్, ఆర్య సమాజ్ నుంచి పలువురు ప్రతినిధులు హాజరైన ఈ కార్యక్రమంలో పలు అంశాలపై చర్చించి, తీర్మాణాలను చేశారు. సనాతన ధర్మ పరిరక్షణకు ప్రతి వారం క్రమం తప్పకుండా ఆలయాల్లో భజనలు, సత్సంగము నిర్వహించాలన్నారు. సిటీలోని 150 డివిజన్ లల్లో ప్రతి డివిజన్ కు 5 మందికి కార్యాచరణ ప్రణాళిక ఇవ్వాలన్నారు. తల్లిదండ్రులు, పురోహితులు ధర్మం గురించి నేటి తరం పిల్లలకు వివరించి చెప్పాలన్నారు. కులపెద్దలతో సమావేశాలు ఏర్పాటు చేసి మత మార్పిడిలు నిరోదించాలన్నారు. గడపలోనే కులం, బయటకు వస్తే మాత్రం హిందు మతం అని చెప్పాలన్నారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ప్రతినిధులు సామన్ల వెంకటేశ్వర్ రావు, జగదీశ్, ఆర్ఎస్ఎస్ సుబ్బరాజు, కృష్ణప్రసాద్, ఆర్య సమాజ్ వానప్రస్థ భరతముని, జయప్రకాశ్, మాణిక్యం, విజయ్ కుమార్, అశోక్, వేణుగోపాల్, రాంబాబు, జయరాజ్ ఆర్య, డి. పృథ్వీరాజ్, జగదీష్, కుమార్ పాల్గొన్నారు.






# బాధిత కుటుంబాలను పరామర్శించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి

గొల్లపల్లి జులై 13 (ప్రజామంటలు):

గొల్లపెల్లి మండలం లోత్తునూర్ గ్రామంలో పలువురి బాధిత కుటుంబాలను పరామర్శించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్త గుంటుకుల లచ్చయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, లక్కం సత్తవ్వ అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వారీ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి గారు మాజీ సర్పంచ్ సీనియర్ నాయకులు భీమా సంతోష్ ఎక్స్ ఎంపీటీసీ గుంటుకుల నర్సయ్య గ్రామాశాఖ అధ్యక్షులు ఆకుల సుమన్ గౌడ్ మాజీ సర్పంచులు చిర్ర గంగాధర్ రేవేల్ల సత్యనారాయణ గౌడ్ రేవేల్ల స్వామి గౌడ్ పురంషెట్టి వెంకటేష్ కాసరపు అరవింద్ గౌడ్, కొంద్ర గంగారెడ్డి ,శ్రీధర్ కంద్ది వెంకటేష్ ,నేరేళ్ళ మహేష్ లంబ లక్ష్మణ్ గడ్డం తిరుపతి రెడ్డి మల్లేశం మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



**జగిత్యాల జిల్లా బీర్పూర్ లో ప్యాంట్ వెనక డమ్మీ గన్ పెట్టుకొని తిరుగుతున్న కమ్మునూరు కు చెందిన రాజ్ కుమార్ అనే వ్యక్తిని రేకులపల్లె వద్ద అదుపులోకి తీసుకున్న పోలీసులు. ఆ గన్ డమ్మీ గన్ గా తేల్చిన పోలీసులు. డమ్మీ గన్ పై విచారణ చేపట్టిన పోలీసులు.**



# ఆత్మవిశ్వాసం ముందు అంగవైకల్యం బలాదూర్

**రోడ్డు ప్రమాదంలో అంగవైకల్యం వచ్చిన ఆత్మవిశ్వాసంతో ముందుకు**

**వెల్డింగ్ షాపు ను నిర్వహిస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్న గట్టు మధు**

**వికలాంగుల పెన్షన్ ఇప్పియ్యాలంటూ మంత్రికి వేడుకోలు**

చిగురుమామిడి జూలై 13 (ప్రజామంటలు):

అవయవాలు సరిగా ఉన్న జీవించడం భారమవుతున్న నేటి సమాజంలో,అంగవైకల్యం ఉన్న ఆత్మవిశ్వాసంతో జీవిస్తూ పదిమందికి ఆదర్శంగా నిలుస్తున్నాడు ఓ నిరుపేద యువకుడు.వివరాల్లోకి వెళ్తే కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఓగులాపూర్ గ్రామానికి చెందిన గట్టు మధు దాదాపు మూడు సంవత్సరాల క్రితం ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో తన కాలును పోగొట్టుకున్నాడు. అంతటితో కృంగిపోకుండా ఆత్మవిశ్వాసం గుండె ధైర్యంతో ముందుకు వెళ్తున్నాడు మధు.నిరుపేద కుటుంబానికి చెందిన గట్టు మధుకు ముగ్గురు పిల్లలు,ఎలాంటి ఆస్తిపాస్తులు లేని మధు ఆరోగ్యం నుంచి కోలున్నాక. కృత్రిమ కాలుతో వెల్డింగ్ షాపు నిర్వహిస్తూ కుటుంబాన్ని వెళ్లదీసుకుంటూ ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నాడు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యంతో రెండున్నర సంవత్సరాలుగా ఎలాంటి పింఛన్ మంజూరు కాకపోవడంతో నాన్న ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నైనా పెన్షన్ అందుతుందో ఏమో అని ఆశగా ఎదురు చూస్తున్నాడు గట్టు మధు. రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తనకు వికలాంగుల పెన్షన్ మంజూరు చేయించి ఆదుకోవాలని కోరుతున్నాడు. వికలాంగుడి నైన తనను ప్రభుత్వం ఆదుకొని, ఎవరైనా దాతలు తోడ్పాటును అందించి ఆర్థిక సహాయం అందజేసి మరింత ఉపాధి కలిగేలా చూడాలని గట్టు మధు కోరుతున్నాడు.



# కృష్ణవేణి స్కూల్లో ఎల్లో కలర్ డే, మెహందీ వేడుకలు

సికింద్రాబాద్ జూలై 13 (ప్రజామంటలు):

బన్సీలాల్ పేట డివిజన్ భోలక్ పూర్ లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో శనివారం ఎల్లో కలర్ డే, మెహందీ వేడుకలను కన్నులపండువగా నిర్వహించారు. ఈసందర్భంగా నర్సరీ, ఎల్.కే.జీ, యూకేజీ చిన్నారి విద్యార్థులు ఎల్లో కలర్ దుస్తులు ధరించి, ఎల్లో కలర్ ఫ్రూట్స్ బనాన, మ్యాంగో, లేమన్, లాంటి పండ్లు తీసుకొని స్కూల్ కు వచ్చి, ప్రదర్శించారు. ఎల్లో బెలూన్స్ తో స్కూల్ ఆవరణలో ఆట, పాటలతో సందడి చేశారు. ఆషాడ మాస సందర్భంగా చిన్నారులు గోరింటాకు పెట్టుకున్నారు. ఈసందర్భంగా కరస్పాండెంట్ డాక్టర్ మంచాల శ్రీనివాసులు మాట్లాడుతూ.... పిల్లలకు సంస్కృతి, సాంప్రదాయాలను తెలియచేయుటకు ఇలాంటి ఉత్సవాలు జరుపుతున్నామన్నారు. కార్యక్రమంలో హెడ్మాస్టర్ జ్యోతి, సిబ్బంది విజయభాస్కర్, పుష్పలత, సంపూర్ణ, ఐలయ్య పాల్గొన్నారు.

# ప్రభుత్వం త్వరలోనే 2 లక్షల రైతు రుణాలను ఏకకాలంలో మాఫీ చేస్తుంది

**పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరి సలహాలు స్వీకరిస్తాం**



ధర్మపురి జూలై 13 (ప్రజామంటలు):

మండలంలోని అరపెల్లి గ్రామంలో జైన సొసైటి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి. జైన అరపెల్లి ఎరువుల గోదామును శనివారం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... రైతాంగానికి మేలు జరిగే విధంగా ఇక్కడ నూతనంగా ఏర్పాటు చేసిన ఎరువుల గోదామును ప్రారంభించినందుకు చాలా సంతోషంగా ఉందని, ఇక్కడి ప్రాంత రైతాంగానికి ఎరువుల గోదాము చాలా ఉపయోగపడుతుందని, ఎరువుల స్టాక్ కి సంబంధించి ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని, ప్రభుత్వం త్వరలోనే 2 లక్షల రైతు రుణాలను ఏకకాలంలో మాఫీ చేయడం జరుగుతుందని,ఇటీవల వడ్ల కొనుగోలు కూడా ఎటువంటి కటింగ్ లేకుండా రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా పూర్తి చేయడం జరిగిందని,గత ప్రభుత్వం చేసిన పొరపాట్లు ఇప్పుడు జరగకుండా పరిపాలన కొనసాగిస్తామాని, రైతులకు మేలు జరిగే విషయంలో పార్టీలకు అతీతంగా ఎవ్వరూ ఎటువంటి సూచనలు, సలహాలు ఇచ్చిన స్వీకరిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వరుణుడి కరుణకై చంద్రశేఖరునికి పూజలు

(రామ కిష్టయ్య సంగన భట్ల)



ధర్మపురి జూలై 13 (ప్రజామంటలు):

దేశం, తెలంగాణ రాష్ట్రం, ధర్మపురి క్షేత్రం సర్వం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ, ధర్మపురి క్షేత్రంలో వరుణుని కటాక్ష వీక్ష ణాలు సోకాలని కోరుతూ ప్రత్యేక దైవ పూజలు నిర్వహించారు. అనాదిగా ఆచరిస్తున్న సాంప్రదాయ ఆచరణలో భాగంగా క్షేత్రం లోని దేవస్థానం గోదావరి దారిలోని పురాతనమైన శ్రీచంద్రశేఖర ఆలయంలో వానలు సకాలంలో కురవాలని ప్రార్ధిస్తూ జలాభిషేక కార్యక్రమం నిర్వహించారు. శనివారం ప్రారంభ దినంనాడు నిర్వాహక కమిటీ బాధ్యుల ఆధ్వర్యంలో, మునుముందుగా అభిషేక ప్రియుడైన శంకరునికి, గోదావరి నది నుండి బిందెలతో పవిత్ర నదీ జలాలను కొనితెచ్చి సంతత ధారగా మహన్యాస పూర్వక రుద్రా భిషేకాన్ని వేదోక్త సాంప్రదాయ ప్రకారం నిర్వహించారు. వేదవిదులైన మధు శంకర మధు రామ శర్మ, పెద్ధంభట్ల నరేందర్, పాలెపు దత్తాత్రి శర్మ, కొరిడే నరహరి శర్మ, శంకర్, కాకెరి అమర్, జన్మించి రాములు, నాగేశ్వర్, రవి, నరసింహ మూర్తి, జనమంచి నర్సయ్య శర్మ, శంకరశర్మ, బాలకృష్ణశర్మ, పెండ్యాల చంద్రశేఖర శర్మ, వెంకట రమణ, మహేందర్ శర్మ, శ్రీ కంఠ శర్మ, గుడ్ల శ్రీధర్, వంశీ, రఘునాథ్, దినేశ్, విజయ్, కొరిడే శంకర్, రామ కిష్టయ్య, శివప్రసాద్, నరేందర్, వంశీ కృష్ణ, ద్యామక్క శ్రీనివాస్, బాల చందర్, రాజేశ్వర్, నరేందర్, మధు శంకర్, గణేశ్, గుండి శంకర్, దత్తాత్రి, ప్రభాకర్, గుడ్ల నరహరి, రమేశ్, విఘ్నేష్, సురేష్, రాజేంద్ర ప్రసాద్, లక్ష్మీ కాంత్, రామకృష్ణ, రాంకిషన్, వంశీ పాలేపు, ద్యా మక్క శ్రీనివాస్, సంగన భట్ల సునీల్ తదితరులు, అభిషేక పూజలు నిర్వహించారు. ఆదివారం ముగింపు పలికి, గోపాల కాల్వలు నిర్వహించి, గోదావరిలో స్నానాలు ఆచరించి, ప్రసాదాలు స్వీకరించనున్నారు.




# దోమల నివారణ అందరి బాధ్యత

**డెంగ్యూ వ్యాధి వ్యాప్తి పై అవెర్నెస్**

సికింద్రాబాద్ జూలై 13 (ప్రజామంటలు):

ప్రస్తుత వానా కాలంలో దోమలతో అనేక వ్యాధులు సంక్రమించే ప్రమాదం ఉన్నందున ప్రతి ఒక్కరు దోమల నివారణపై శ్రద్ద పెట్టాలని జీహెచ్ఎమ్సీ ఎంటమాలజీ డిపార్ట్ మెంట్ సూపర్ వైజర్ ఎస్. రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం పద్మారావునగర్ లోని ఉమా మాంటిస్సోరి పాఠశాలలో విద్యార్థులకు డెంగ్యూ వ్యాధి, దోమల వ్యాప్తి, నివారణకు తీసుకొను జాగ్రత్తల అంశాలపై ఆయన వారికి అవగాహన కల్పించారు. ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని, ఇల్లు, ఆఫీస్ పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో ఎండీ సాదిక్, ఈ. రవికాంత్, ఏ. శ్రీనివాస్, ఎస్.కే షమీమ్ పాల్గొన్నారు.

# జువ్వాడి కృష్ణరావు ని విమర్శించే స్థాయి నీకు లేదు ఎమ్మెల్యే సంజయ్ రావు



ఇబ్రహీంపట్నం జూలై 13 (ప్రజామంటలు):

కోరుట్ల నియోజకవర్గంలో ఎంత అభివృద్ధి చేయాలో అంత అభివృద్ధి చేసినం మేము అధికారంలో ఉన్నప్పుడు, మళ్ళీ అధికారంలోకి వచ్చినం నియోజకవర్గంకు కావలసిన పనులు చేస్తాం. జువ్వాడి కృష్ణరావు ధర్మపురి దేవస్థాన కమిటీ చైర్మన్ గా చేసినప్పుడు మరియు పెద్దలు స్వర్గీయ రత్నాకర్ రావు ఉమ్మడి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రిగా చేసినప్పుడు మీరు ఏడ పన్నారు. ఆనాడే ప్రతి దేవాలయానికి దూప, దీప నైవేద్యం కింద అనేక దేవాలయాలకు నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేసింది జువ్వాడి బ్రదర్స్ మాత్రమే.

**మీరు పదేళ్లు అధికారంలో ఉండి ఏం చేసినారు.**

జువ్వాడి కృష్ణరావు కి ఎండోమ్మెంట్ అధికారులను బెదిరించి ప్రొసీడింగ్ తీసుకునే అవసరం లేదు మీకు అవసరం అవి ఎందుకంటే అధికారంలో లేరు కదా ఆ పనులు బెదిరించుడు మీకు అవసరం. మీ అయ్యను అడుగు ఆనాడు జువ్వాడి రత్నాకర్ రావు దగ్గర నిలబడి కాంట్రాక్టు పనులు చేసినప్పుడు నువ్వు చెడ్డిలు కూడా వేసుకోలేదు నువ్వు మా జువ్వాడి బ్రదర్స్ ను విమర్శిస్తావా? నువ్వు, నీ అయ్య ఇద్దరు కలిసి నియోజకవర్గంలో ఏమి అభివృద్ధి పనులు చేసారో చెప్పండి. లేదంటే మీ బ్రతుకంత మంది మీద ఆధారపడటమేనా...

**ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడు సంజయ్ రావు. లేదంటే నీ భరతం పడుతాం...**

ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షుడు గూడ శ్రీకాంత్ రెడ్డి ఎస్సీ సెల్ అధ్యక్షుడు దుదిగం బిసి సెల్ అధ్యక్షుడు బుస రాజేశ్వర్, మాజీ ఎంపీటీసీ లు వెంకట్, జలేష్, నాయకులు బండి రాజేష్, ఎలాల వెంకట్ రెడ్డి, కాశిరెడ్డి భాస్కర్ రెడ్డి, క్యాతం తిరుపతి రెడ్డి, గడ్డం శేఖర్ రెడ్డి, రెబ్బటి రాజశేఖర్ యాదవ్, తీపిరి అశోక్, కొమ్ముల మోహన్ రెడ్డి, గూడ రాజు, సాయన్న, మారుతీ, శ్రీనివాస్ రావు, నరేష్, కుంబాల లింగారెడ్డి, వేంకటాద్రి, విజయ్, మోహన్ రెడ్డి మరియు మండల నాయకులు పాల్గొన్నారు.





# డెంగ్యూ వ్యాధి ప్రబలిన గ్రామాన్ని సందర్శించిన

**జిల్లా ఉపవైద్యాధికారి**

**అవగాహన కల్పించిన వైద్యాధికారి**

జగిత్యాల జులై 13 (ప్రజా మంటలు)

డెంగ్యూ వ్యాధి నివారణకు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస్ అన్నారు. జగిత్యాల మండలం అంబర్పేట గ్రామంలో పలువురికి డెంగ్యూ వ్యాధి సోకడంతో హుటాహుటిన శనివారం వివిధ శాఖల సమన్వయంతో వైద్య బృందం అంబర్పేట గ్రామాన్ని కలియతిరిగి డ్రైనేజీల వద్ద బ్లీచింగ్ పౌడర్ , స్ప్రే చేయించారు ఈ సందర్భంగా ఉపవైద్యాధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి నివారణకు తీసుకోవాల్సిన చర్యలను, నివారణ ఉపాయాలను గ్రామస్తులకు వివరించారు.



## జనగామ జిల్లా తీన్మార్ మల్లన్న టీం అధ్యక్షురాలిగా మంద సరిత

జనగామ జూలై 13 (ప్రజామంటలు):
ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆదేశాల మేరకు తీన్మార్ మల్లన్న టీం రాష్ట్ర అధ్యక్షులు మాదం రజనీ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భావన ఆదేశానుసారం జనగామ జిల్లా తీన్మార్ మల్లన్న టీం అధ్యక్షురాలిగా మంద సరిత నియమించి, నియామక పత్రం అందజేశారు. పాలకుర్తి మండల అధ్యక్షురాలిగా గుంటుక నవ్యను నియమించారు. కార్యక్రమంలో జనగాం జిల్లా మల్లన్న టీం అధ్యక్షులు మంద దిలీప్, జనగాం జిల్లా ఉపాధ్యక్షులు కాసోజు బ్రహ్మచారి, పెద్దవంగర మండల అధ్యక్షుడు గరిగంటి నవీన్ టీం సభ్యులు పాల్గొన్నారు.

### ఇంటర్నేషనల్ ఓమౌజయా యునైటెడ్ యంగ్ స్టార్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

## అండర్-17 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

భీమదేవరపల్లి జూలై 13 (ప్రజామంటలు):
ఇంటర్నేషనల్ ఓమౌజయా యునైటెడ్ యంగ్ స్టార్స్ అసోసియేషన్ (ఐ.ఏ.యు.వై.ఏస్.ఏ) స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు నిర్వహించే అండర్-17 క్రికెట్ టోర్నమెంట్, ముల్కనూర్ జిల్లా పరిషత్ పాఠశాల మైదానంలో ఘనంగా ప్రారంభమైంది. ఈ టోర్నమెంట్‌లో భీమదేవర పల్లి మండలంలోని వివిధ గ్రామాలనుండి మొత్తం పది జట్లు పాల్గొంటున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంస్థ అధ్యక్షులు తిరుమల రిషి, ఏస్.ఆర్.టీ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మొగిలి హాజరైనారు. ఈ టోర్నమెంట్‌కు ఎంపైర్లుగా స్టాలిన్, శ్రీను, ప్రశాంత్ వ్యవహరించారు. ఈ సందర్భంగా తిరుమల రిషి మాట్లాడుతూ%ౌ%. పిల్లలలో ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించే విధంగా క్రీడలను, ప్రతిభను ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ పోటీలను నిర్వహిస్తున్నామని



తెలిపారు. విజేతలకు నగదు బహుమతి, ట్రోఫీని ఆదివారం జరిగే ఫైనల్ తర్వాత అందజేయడం జరుగుతుందని టోర్నమెంట్ నిర్వాహకులు హుస్సేన్ బాషా తెలిపారు. ఈ కార్యక్రమంలో కోర్ టీం సభ్యులు వంశీ, ముల్కనూర్ సభ్యులు చందర్, అంజి రెడ్డి, చంటి, మనోజ్, గిరిచరన్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

### పోతన స్మారక మందిరం నిర్మాణ పనులు

## రెండు నెలలో పూర్తికి ఎమ్మెల్యే హామి



జనగామ జూలై 13 (ప్రజామంటలు):
జనగామ జిల్లా పాలకుర్తి మండలం బమ్మెరలో ఆగిపోయిన పోతన స్మారక మందిరం నిర్మాణ పనులను రెండు నెలల లోనే పూర్తి చేస్తామని సమీక్ష చేసి హామి ఇచ్చిన ఎమ్మెల్యే యశ్వసిని రెడ్డికి,జిల్లా ఆదికార్లకు పోతన సాహిత్య కళావేదిక అధ్యక్షుడు మాన్యపు బుజేందర్ ధన్యవాదాలు తెలిపారు. గురువారం పాలకుర్తి నియోజకవర్గం స్థాయి సమావేశం మండలం లోని బమ్మెర గ్రామంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, జిల్లా అధికారులు పాల్గొని బమ్మెర పోతన స్మారక మందిరం సమీక్షలో జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ అధికారులకు పాల్గొని సమీక్షించారు.

## రోడ్డు మధ్యలో ప్రమాదకర గుంత ఆదమరిస్తే అంతే సంగతులు...!?

### స్పందించని అధికారులు

జమ్మికుంట జూలై 13 (ప్రజామంటలు):
కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 23 వార్డులో ప్రమాదకరంగా మారిన మురికి త మూడు సంవత్సరాల క్రితం ఈ మురికి గుంతను చెత్త చెదారం పేరుకుపోయిన సందర్భంలో ఈ గుంతను తవ్వడం జరిగింది. సమస్య పరిష్కారం అయిన అనంతరం మళ్లీ దానిని మరమ్మత్తు వదిలేశారు. చాలా సార్లు మున్సిపల్ కమిషనర్ కు మిగతాధికారులకు ఎన్నిసార్లు కలిసిన కూడా మరమ్మత్తుల నిమిత్తం వినతి పత్రాలు ఇచ్చిన అధికారులు స్పందించకపోవడం గమనార్హం. దారిపై రాకపోకలు సాగిస్తున్న వాహనదారులకు ఈ గుంత ప్రమాదకరంగా మరింది. రాత్రి సమయంలో సరిగ్గా కనబడకపోవడం ఆ ప్రాంతం అంత చీకటి మాయంగా ఉంటుందనీ అదే సమయంలో ఆ దారి నుండి వస్తున్న వాహనదారులు ఇబ్బంది పడుతున్నారని ఆ వార్డుకు సంబంధించిన ప్రజలు దీనిని వెంటనే మరమ్మత్తులు చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలని వారు అధికారులను కోరుతున్నారు .




## అనాథ బాలికల ఆశ్రమంలో ఓపెన్ లైబ్రరీ ఏర్పాటు చేసిన ఆకర్షణ

**తన 14వ లైబ్రరీని ఓపెన్ చేసిన 12 ఏండ్ల ఆకర్షణ**

**ఇటీవల ప్రధాని మోదీ, రాష్ట్రపతి ల ప్రశంసలు అందుకున్న ఆకర్షణ**

**త్వరలో సిటీ మెట్రో స్టేషన్ లో ఓపెన్ లైబ్రరీల ఏర్పాటు..**




ఆకర్షణ ను అభినందిస్తున్న ఆనాధ ఆశ్రమ నిర్వాహకులు

సికింద్రాబాద్, జూలై 13 ( ప్రజామంటలు ) :
బేగంపేట లోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ కు చెందిన 8 వ తరగతి చదువుతున్న ఆకర్షణ అనే 12 ఏండ్ల బాలిక తనే చొరవ తీసుకొని వరసగా ఓపెన్ లైబ్రరీలు ఏర్పాటు చేస్తోంది. శనివారం బన్సీలాల్ పేట బోయిగూడలోని బాలికల ఆగ్జలియమ్ నవజీవన అనాధాశ్రమంలో తన14వ ఓపెన్ లైబ్రరీని అధికారులతో కలసి ప్రారంభించింది. ఈ సందర్భంగా పలువురు వక్తలు ఆకర్షణ సేవా భావాన్ని, గ్రంధాలయాల ఏర్పాటు కాంక్షను అభినందించారు. కార్యక్రమంలో యూనిసెఫ్ ప్రొగ్రాం మేనేజర్ డేవిడ్ రాజ్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ప్రతినిధి తన్నీరు ప్రమోద, డీసీపీవో శ్రీనివాస్, ఇంగ్లీష్, ఫారిన్ లాంగ్వేజెస్ రిటైర్డ్ లైబ్రరీ అసిస్టెంట్ ప్రొఫెషనల్ టీవీ ప్రఫుల్లా చంద్ర, ఆగ్జలియమ్ నవజీవన్ బాలికల ఆనాధాశ్రమ నిర్వాహకులు, విద్యార్థినులు, ఆకర్షణ పేరేంట్స్ పాల్గొన్నారు.

**కోవిడ్ పాండమిక్ లో లైబ్రరీ ల ఏర్పాటుకు పడిన బీజం:**
ఆకర్షణ తండ్రి సతీష్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ... 2021 లో కోవిడ్ పాండమిక్ లో పలు సేవా కార్యక్రమాల నిర్వహణకై తాము సిటీలోని ఎం.ఎన్.జే చిన్నారుల క్యాన్సర్ ఆసుపత్రికి వెళ్లగా అక్కడి చిన్నారి పేషంట్లు అడిగిన మేరకు తమ కూతురు ఆకర్షణ కొన్ని రంగుల చిత్రాలు కలిగిన పుస్తకాలను ఇచ్చిందన్నారు. ఆసుపత్రి నిర్వాహకులు ఈ విషయాన్ని తెలుసుకొని పుస్తకాలను సేకరించి లైబ్రరీలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఇక అప్పటి నుంచి ఆకర్షణ తానే స్వయంగా సేకరించిన 8400 పుస్తకాలతో ఇంతవరకు పోలీస్ స్టేషన్లు, బాలికల జువైనల్ హెూం, ప్రభుత్వ స్కూళ్ళల్లో 13 లైబ్రరీలను ఏర్పాటు చేసిందన్నారు. ఈ విషయం తెలుసుకున్న ప్రధాని నరేంద్రమోదీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము లు ఆకర్షణ ను మెచ్చుకున్నారన్నారు. ప్రధాని స్వయంగా 2వేల పుస్తకాలను ఆకర్షణ కు పంపించారని తెలిపారు. ఇలాగే ఆకర్షణ మొత్తం 25 లైబ్రరీలు ఏర్పాటు చేయాలనే లక్ష్యంగా పెట్టుకుందన్నారు. 25 వ లైబ్రరీ ప్రారంబోత్సవానికి ప్రధానమంత్రి మోదీ హాజరవుతానని చెప్పారని అన్నారు. ఇటీవల మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రధాని మోదీ ఆకర్షణతో మాట్లాడి మెచ్చుకున్నారు.



బాలికల ఆశ్రమంలో లైబ్రరీని ప్రారంభించిన ఆకర్షణ

**అనాధ బాలికలకు ఉచితంగా హెల్త్ ఇన్సూరెన్స్ కల్పిస్తా..**
బోయిగూడ లోని అనాధ బాలికల ఆశ్రమంలోని 45మంది గర్ల్స్ స్టూడెంట్స్ కు తానే ఖర్చులు భరించి ఉచితంగా హెల్త్ ఇన్స్యూరెన్స్ కల్పించనున్నట్లు ఆకర్షణ తండ్రి సతీష్ కుమార్ ఈసందర్భంగా ప్రకటించారు. సనత్ నగర్ లో క్యాన్సర్ వ్యాది మెడికల్ ఎక్విప్ మెంట్ తయారీ కంపెనీలో ఉద్యోగం చేస్తున్న సతీష్ ను ఈసందర్భంగా ఆశ్రమం నిర్వాహకులు అభినందించారు.



ఇటీవల ఆకర్షణను అభినందిస్తున్న ప్రధాని మోదీ

త్వరలో తమ కూతురు ఆకర్షణ హైదరాబాద్ మెట్రో రైల్ స్టేషన్ లో ఓపెన్ లైబ్రరీ లను ఏర్పాటు చేయడానికి ఎల్ ఆండ్ టీ అధికారులతో మాట్లాడామని, ఇందుకు వారు ఓకే చెప్పారని తెలిపారు. మెట్రో స్టేషన్ లో బుక్స్ తీసుకొన్న ప్రయాణీకులు మెట్రో ప్రయాణంలో చదివి, వాటిని తిరిగి తర్వాతి తాము దిగే స్టేషన్ లో ఇవ్వడానికి వారు ఏర్పాట్లు చేస్తున్నారని తెలిపారు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియాతో కలసి నేషనల్ బుక్ ట్రస్ట్ సహాకారంతో ఆకర్షణ త్వరలో మొదటి మెట్రో ఓపెన్ లైబ్రరీని మధురానగర్ మెట్రో స్టేషన్ లో ప్రారంభించబోతుందని సతీష్ కుమార్ ప్రకటించారు.

## సుదీర్ఘ కాలం పనిచేసి బదిలీపై వెళ్లుతున్న ఉపాధ్యాయులకు సన్మానం




జనగామ జూలై 13 (ప్రజామంటలు):
జనగామ జిల్లా వెంకిర్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సుదీర్ఘ కాలం పనిచేసిన ఉపాధ్యాయులు ప్రమోషన్లలో బదిలీలో ఇతర పాఠశాలలకు బదిలీ అయిన సందర్భంగా శనివారం ఘనంగా సన్మానించారు. ప్రధానోపాధ్యాయులుబి. చొక్కయ్య అధ్యక్షతన జిహెచ్ఎం ఏ.విష్ణు, ఎస్ఎసైన్స్ఎన్. నర సింహారెడ్డి, బి నరేందర్ లకు ఉపాధ్యాయ బృందం అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు జి. లక్ష్మి సభ్యులు గ్రామ మాజీ సర్పంచ్ కీర్తి లక్ష్మీ నరసయ్య పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఘనంగా పూలదండలతో శాలువా, మొమెంటులతో సన్మానించారు. ఉపాధ్యాయుల బదిలీలలో పాఠశాలకు నూతనంగా విచ్చేసిన గోపాలకృష్ణ, రవి కుమార్, లక్ష్మణ్ బాబు అజీజ్ పాషా, కుమారస్వామి ఘనంగా సన్మానించారు. అంకితభావంతో పనిచేయాలని అత్యున్నత ఫలితాలను రాబట్టాలని అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు గర్దాసు లక్ష్మీ, మాజీ సర్పంచ్ కీర్తి లక్ష్మయ్య ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అనురాధ, శ్రీనివాస రెడ్డి సంపత్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.




## జగిత్యాల జిల్లా బాడీ బిల్డింగ్ నూతన కార్యవర్గ సమావేశం

జగిత్యాల జూలై 13 (ప్రజామంటలు):
జిల్లాలో నూతనంగా బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ఎన్నుకోగా, ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అబ్జర్వర్ గా రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.డి. ఇంతియాజ్ ముస్తాక్ ఆలీ, కరీంనగర్ బాడి బిల్డింగ్ అసోసియేషన్ హాజరయ్యారు, జిల్లా బాడీ బిల్డింగ్ బాడీ మెంబర్స్ జగిత్యాల జిల్లా బాడీ బిల్డింగ్ అసోసియేషన్ చైర్మన్ గా మంచాల కృష్ణ ని ఎన్నుకొన్నారు. జగిత్యాల జిల్లా బాడీ బిల్డింగ్ అసోసియేషన్ అధ్యక్షులుగా డాక్టర్ ఏ. శైలేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా జి. భీమయ్య, మరియు ఏ. చిన్న గంగారాం ప్రధాన కార్యదర్శిగా, రామాంజనేయులు జాయింట్ సెక్రెటరీగా, ఎస్. రమేష్, మరియు వి. శ్రీనివాస్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా, పి. నరేష్, ఎస్.కే. శంషుద్దీన్ ను నూతనంగా బాడీ బిల్డింగ్ అసోసియేషన్ లో మెంబర్స్ గా ఎన్నుకోన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు నుంచి నాలుగు నెలల వ్యవధిలో జగిత్యాలలో జిల్లా బాడీ బిల్డింగ్ కాంపిటేషన్ ఏర్పాటు చేయడానికి నిర్ణయించుకున్నమని. చైర్మన్ మంచాల కృష్ణ జగిత్యాల జిల్లా బాడీ బిల్డింగ్ కాంపిటీషన్ కు కావాల్సిన సహాయ, సహకారాలు అందిస్తారని తెలిపారు. కావున జగిత్యాల జిల్లాలోని ప్రతి జిమ్ నుండి బాడీ బిల్డర్స్ అందరు తప్పకుండా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరారు. రియు విరూపక్షీ గార్డెన్స్ లో నూతన ఎన్నుకోబడ్డ సభ్యులు మొక్కలు నాటారు.

## సీఎం సహాయ నిధి ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

జగిత్యాల జులై 13( ప్రజామంటలు):
రూరల్ మండలము లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన గడ్డం గంగారెడ్డి మోకాలు కీలు సమస్యతో బాధపడుతూ, ర్థికంగా శస్త్ర చికిత్స చేసుకొనే స్తోమత లేక పోవడం తో, సమస్యను స్థానిక నాయకులు జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ దృష్టికి తీసుకురాగా, దించిన ఎమ్మెల్యే ప్రభుత్వం ద్వారా 80 వేల రూపాయల విలువ గల ఎల్ఓసిని ఎమ్మెల్యే క్వార్టర్లో వారి కుమారుడు నరేష్ కు అందజేసిన శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో నాయకులు దామోదర్ రావు, చెరుకు జాన్, సత్తిరెడ్డి ,ఏలేటి రాజిరెడ్డి, చంద్రారెడ్డి గర్వందుల గంగన్న, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## గుడుంబా స్థావరాలపై పోలీసులు, ఎక్సైజ్ అధికారుల సంయుక్త దాడి

జగిత్యాల జూలై 13 (ప్రజామంటలు):
గుడుంబా స్థావరాలపై పోలీసులు, ఎక్సైజ్ అధికారుల సంయుక్త దాడి. రాయికల్ మండలం ధర్మాజీ పేట్, రాజ్ నగర్ తండా, గాంధీ తండాల్లో నిర్వహిస్తున్న గుడుంబా స్థావరాలపై పోలీస్, ఎక్సైజ్ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. సుమారు 250 లీటర్ల బెల్లం పానకం, నాటు సారా తయారీ సామాగ్రిని ద్వంసం చేశారు.



## సియాసత్ ఉర్దూ దిన పత్రిక ఎడిటర్ మీర్ అలీఖాన్ కు సన్మానం

జనగామ జూలై 13 (ప్రజామంటలు):
జనగామ జిల్లా కేంద్రంలో నూతనంగా ఎం ఎల్ సి గా నియమించబడిన సియాసత్ ఉర్దూ దిన పత్రిక ఎడిటర్ మీర్ అలీ ఖాన్ ను శనివారం జనగామలో టీపీసీసీ సభ్యులు డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణ నాయక్ ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవీఎస్ జనగామ జిల్లా గౌరవ అధ్యక్షులు లకావత్ కిరణ్ నాయక్ , జిల్లా అధ్యక్షులు రాజేందర్ నాయక్ జమాల్ షరీఫ్ పాల్గొన్నారు



# మంచి చేయాలనుకునే వారికి స్వాగతం

**ఎపిలో అంతా కలసి అభివృద్ది చేసుకుందాం**

**సేవ చేసేందుకే భగవంతుడు పునర్జన్మ ఇచ్చాడు**

**కొలనుకొండలోని హరేకృష్ణ గోకుల క్షేత్రంలో చంద్రబాబు**

అమరావతి,జూలై13 (ప్రజా మంటలు):

మంచి చేయాలనుకునేవారికి ఇక స్పీడ్ బ్రేకర్లు ఉండవని సీఎం చంద్రబాబు తెలిపారు. గుంటూరు జిల్లా కొలనుకొండలోని హరేకృష్ణ గోకుల క్షేత్రంలో నిర్వహించిన అనంతశేష స్థాపన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వేంకటేశ్వర ఆలయ నిర్మాణంలో భాగంగా ఇక్కడ అనంతశేష స్థాపన చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. 'మంచి చేసే వారందరికీ ఆంధ్రప్రదేశ్ చిరునామాగా ఉంటుంది. మంచి చేసే వారంతా ఏపీలో ఇక ముందుకు రావాలి. అక్షయపాత్ర స్ఫూర్తితో అతి త్వరలో అన్న క్యాంటీన్లను పునఃప్రారంభిస్తాం. హరేకృష్ణ సంస్థ దైవసేవతో పాటు మానవ సేవను సమానంగా చేస్తోంది. ఆధ్యాత్మికత ద్వారా వచ్చే మానసిక ఆనందం లేకపోతే ముందుకెళ్లలేం అన్నారు. దైవత్వాన్ని అందరిలో పెంపొందించేలా అక్షయ పాత్ర అంతర్జాతీయ అధ్యక్షుడు మధుపండిత్ కృషి చేస్తున్నారు. 50 మంది ఐఐటీ పట్టభద్రులు సేవా కార్యక్రమంలో పాల్గొనడం అభినందనీయం. ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటూనే ఆధ్యాత్మిక సేవలనూ కొనసాగించాలి. వేంకటేశ్వరస్వామి దయతోనే బాంబు పేలుళ్ల నుంచి బయటపడ్డానని ఈ సందర్భంగా చంద్రబాబు అన్నారు. పేదరిక నిర్మూలన నినాదమే తన లక్ష్యమన్నారు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు.



ప్రభుత్వంతోపాటు ఇలాంటి స్వచ్ఛంద సంస్థల సహాయంతో రాష్ట్రాన్ని అభివృద్ధి దిశలో నడిపిస్తామన్నారు. సమాజానికి ఇంకా ఏదో చేయాలనే ఉద్దేశ్యంతోనే తిరుమల వెంకటేశ్వరస్వామి తనను కాపాడారన్నారు. తాను నమ్మేదేవుడు, ప్రార్థించే దేవుడు వేంకటేశ్వర స్వామి అని మరోసారి తెలిపారు. 2003లో తనపై 23 క్లైమోర్ మైన్స్ బాంబు బ్లాస్ట్ చేయాలని ప్లాన్ చేశారు. అప్పుడు తన ప్రాణాలను కాపాడింది తిరుమల వేంకటేశ్వరుడని గతాన్ని గుర్తు చేశారు. ఆది ఒక మిస్టరీ అని చెప్పారు.ప్రపంచానికి సేవలందించే అవకాశం కోసమే నాకు తిరిగి ప్రాణభిక్ష పెట్టారు. పేదరికం లేని సమాజ నిర్మాణమే అందరి నినాదం కావాలి. అక్షయపాత్ర ద్వారా ప్రతిరోజు 22 లక్షల మందికి భోజనం పెడుతున్నారు. అన్న క్యాంటీన్లను చిన్న ఫిర్యాదు లేకుండా అక్షయపాత్ర నిర్వహించిందని చంద్రబాబు తెలిపారు. హరేకృష్ణ సంస్థకు అన్నదానానికి దాతలు రూ.3 కోట్లు విరాళం ప్రకటించారు. పారిశ్రామికవేత్త పెనుమత్స శ్రీనివాస్‌రాజు రూ.కోటి విరాళం అందజేశారు. పూర్ టు రిచ్ స్ఫూర్తితో వంద కుటుంబాలను దత్తత తీసుకుంటున్నట్లు చెప్పారు. హరేకృష్ణ సంస్థకు సక్కు గ్రూపు రూ.కోటి విరాళం, యలమంచిలి కృష్ణమోహన్ గ్రూపు రూ.కోటి విరాళం అందించాయి. శ్రీనివాస్‌రాజు, కృష్ణమోహన్, సక్కు గ్రూప్‌ను సీఎం చంద్రబాబు అభినందించారు. ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక భూముల ధరలు పెరిగాయని తెలిపారు. రాజధాని అమరావతిలోని కొలనుకొండలో హరేకృష్ణ గోకుల క్షేత్రాన్ని ఏపీ సీఎం చంద్రబాబు సందర్శించి పూజలు చేశారు. గర్భాలయంలో నిర్వహించిన అనంతశేష స్థాపన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వేంకటేశ్వర ఆలయ నిర్మాణంలో భాగంగా ఇక్కడ అనంతశేష స్థాపన చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబుకు ఆలయ నిర్వాహకులు ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో మాజీ సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణ పాల్గొన్నారు. అక్షయ పాత్ర అంతర్జాతీయ అధ్యక్షుడు మధుపండిత్, మంత్రులు నారాయణ, సవిత, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు పాల్గొన్నారు.



**జానపదగేయ రచయిత, గాయకురాలు శ్రీమతి చిందం అంకారపు సునీత కు గౌరవ డాక్టరేట్..**

జగిత్యాల జులై 13(ప్రజా మంటలు):

స్ఫూర్తి ఇంటర్నేషనల్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ పీస్ ఆఫ్ ఇండియా ఎన్జీవో, స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఇండియా ఎన్జీవో, ఆసియా వేదిక కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ సంయుక్త ఆధ్వర్యంలో 13వ తేదిన హైదరాబాద్ కింగ్ కోటి తిలక్ రోడ్, బొగ్గులకుంటలోని తెలంగాణ సారస్వత పరిషత్ ఆడిటోరియంలో జగిత్యాల జిల్లాకు చెందిన సాహిత్య సేవ, సమాజసేవకురాలు, జానపదగేయ రచయిత, గాయకురాలు చిందం అంకారపు సునీత కు గౌరవ డాక్టరేట్ ను స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఇండియా ఎన్జీవో సంస్థ నిర్వాహకులు లయన్ డాక్టర్ ఆకుల రమేష్,ప్రధాన కార్యదర్శి ఇమ్మిడి శెట్టి రవీందర్, గూడూరి చిన్నారెడ్డి విజయలక్ష్మి ప్రముఖులచేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్బంగా చిందం అంకారపు సునీత మాట్లాతూ ప్రతిభను గుర్తించి ఈ అవకాశం కల్పించిన గౌరవ డాక్టర్ వాసం భూమనందం సాహితీ మిత్రులు,కుటుంబ సభ్యులు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ స్ఫూర్తి వలన సమాజ సేవలో, సాహిత్య సేవలో మరింత బాధ్యతను పెంచిందని వారు తెలియజేశారు. సంస్థ అధ్యక్షులు లయన్ డాక్టర్ ఆకుల రమేష్ కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.డాక్టరేట్ పొందిన ఈ సందర్భంగా.... కళాశ్రీ అధినేత గుండేటి రాజు,సరోజన,అయిత అనిత,కవిత,శ్రీలక్ష్మి,కమల,లావణ్య అభినందనలు తెలిపారు.

# విజయవాడలో

## భారీ వర్షానికి ట్రాఫిక్ జామ్

**కనకదుర్గమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు**

**మరో ఐదు రోజులు రాష్ట్రంలో భారీ వర్షాలు**

విశాఖపట్నం/విజయవాడ, జూలై13ప్ర(ప్రజా మంటలు): వాడ నగరంలోని భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. నగరంలో శుక్రవారం నుంచి ఎడతెరపి లేకుండా వర్షం కురుస్తోంది. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. దీంతో రోడ్లపై వర్షపు నీరు ఎక్కడిక్కడ నిలిచిపోయింది. దీంతో రోడ్లపై చేరిన వర్షపు నీటిని అధికారులు తొలగిస్తున్నారు. వర్షం కారణంగా నగరంలోని పలు ప్రాంతాల్లో భారీగా ట్రాఫిక్ స్తంభించింది.మరోవైపు ఆషాడ మాసం కావడంతో ఇంద్రకీలాద్రికి భక్తులు పోటెత్తుతున్నారు. అమ్మవారికి సారెను సమర్పించేందుకు భారీగా భక్తులు తరలివస్తున్నారు. భారీ వర్షాల కారణంగా కొండ చర్యలు విరిగి పడతాయనే నేపథ్యం లో ఘాట్ రోడ్‌ను అధికారులు నిలిపివేశారు. కనకదుర్గనగర్ నుంచి భక్తులు సారెను తీసుకెళ్తున్నారు. శుక్ర, శని, ఆదివారాలు వీకెండ్స్ కావడంతో భారీగా భక్తులు తరలివస్తున్నారు. భక్తుల తాకిడితో రోడ్లపైన వాహనలు నిలిచిపోతున్నాయి. ఇంద్రకీలాద్రికి సరైనటువంటి పార్కింగ్ సౌకర్యం లేకపోవడంతో భక్తులు రోడ్లపైనే వాహనాలను నిలిపివేస్తున్నారు. దీంతో ఆ ప్రాంతంలో భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. ఇకపోతే ఏపీలో పలు చోట్ల కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. భారీ వర్షానికి కృష్ణా జిల్లా మచిలీపట్నం నీట మునిగింది. శనివారం తెల్లవారుజాము నుంచి మచిలీపట్నంలో భారీ వర్షం కురుస్తోంది. ఈ భారీ వర్షానికి నగరంలోని ప్రధాన రహదారులన్నీ జలమయమయ్యాయి. లక్ష్మీటాకీస్ మొదలుకుని కోనేరుసెంటర్ వరకూ ప్రధాన రహదారిలో రెండు, మూడు అడుగుల మేర వర్షపు నీరు ప్రవహించిం దన్నారు. దీంతో నగర ప్రజలు తీవ్ర అవస్థలు పడ్డారు. వర్షపు నీటిలో వాహనాలు మొరాయించడంతో వాహనదారులు ఇబ్బందులు పడాల్సి వచ్చింది. రోడ్లపై నిలిచిన వర్షపు నీటిని బయటకు పంపేందుకు మున్సిపల్ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఇదిలావుంటే మరో ఐదు రోజులు పాటు ఏపీలో వర్షాలు కురుస్తాయని విశాఖ వాతావరణ కేంద్రం వెల్లడించింది. కోస్తా జిల్లాల్లో ఉరుములు మెరుపులతో కూడిన వర్షం పడే అవకాశముందని, రాయలసీమ జిల్లాలో తేలికపాటి వర్షాలు పడతాయని వాతావరణ కేంద్రం పేర్కొంది. ఉత్తర, దక్షిణ కోస్తా జిల్లాల్లో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని విశాఖ వాతావరణ కేంద్రం వెల్లడించింది. తెలంగాణలోని పలు జిల్లాల్లో వర్షం కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, సిరిసిల్ల, కరీంనగర్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, సిద్ధిపేట జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. ఉరుములు, మెరుపులతో కూడిన ఈదురు గాలులు వీస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది.

# ప్రభుత్వం మారింది... పనులు జాగ్రత్తగా చేయండి

## పాలకొల్లు ఆస్పత్రి నిర్మాణాలు పరిశీలించిన మంత్రి నిమ్మల

భీమవరం,జూలై13 (ప్రజా మంటలు):

కూటమి ప్రభుత్వంలో పనులన్నీ నాణ్యతగా జరగాల్సిందేనని మంత్రి నిమ్మల రామానాయుడు అధికారులను ఆదేశించారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో వంద పడకల ప్రభుత్వాస్పత్రిని ఆయన తనిఖీ చేశారు. కొత్తగా చేపట్టిన భవన నిర్మాణ పనుల తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. శ్లాబ్ నుంచి లీకవుతున్న వర్షపునీరు, నిల్వ ఉన్న నీటిని పరిశీలించారు. 'మీ ఇళ్ల నిర్మాణాలు ఇలాగే ఉంటాయా?' అంటూ అధికారులను ప్రశ్నించారు. ప్రభుత్వం మారిన నేపథ్యంలో పనులన్నీ నాణ్యతగా జరగాల్సిందే నన్నారు. అనంతరం పాత ఆస్పత్రిలో రోగుల సమస్యలను మంత్రి నిమ్మల అడిగి తెలుసుకున్నారు. జగన్ ఐదేళ్ల విధ్వంసం ఆస్పత్రి నూతన భవన నిర్మాణాల్లోనూ కళ్లారా కనిపించిందని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. ఏడాదిలో పూర్తి కావాల్సిన పనులు ఐదే÷–లళైనా వైకాపా ప్రభుత్వం పూర్తి చేయలేదని విమర్శించారు. పనుల పరిస్థితిని కలెక్టర్, వైద్యారోగ్య శాఖ కమిషనర్‌కు ఆయన ఫోనులో వివరించారు. సకాలంలో మిగిలిన పనులు పూర్తయ్యేలా చొరవ తీసుకోవాలన్నారు. అంతకుముందు మంత్రి నిమ్మల రామానాయుడు శనివారం నరసాపురంలో పర్యటించారు. ముందుగా పట్టణంలోని హోటల్‌లో మంత్రి నిమ్మల రామానాయుడు సాధారణ మనిషిలా శనివారం టిఫిన్ చేశారు. పాలకొల్లు నుండి విజయవాడకు వెళుతుండగా, మార్గమధ్యంలోని నరసాపురం తేజ టిఫిన్ సెంటర్లో కారు ఆపి టిఫిన్ చేశారు. ఆయన రాకతో హోటల్ లో ఉన్న చుట్టుపక్కల ప్రజలు ఆశ్చర్యపోయారు. ఈ క్రమంలోనే పాలకొల్లులో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి ప్రాంగణానికి ముందే వర్షపునీరు నిల్వ ఉండటాన్ని చూశారు. టిడిపి ప్రభుత్వ హయాంలో మంజూరైన రూ. 12.60 కోట్లతో గత ప్రభుత్వంలో చేపట్టిన కొత్త భవన నిర్మాణ పనుల అస్తవ్యస్త తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేస్తూ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. భవన స్లాబ్ నుంచి లీకేజ్ అవుతున్న వర్షం నీరు, పలుచోట్ల నిల్వ ఉన్న నీరు పరిస్థితులను స్వయంగా చూసిన మంత్రి మీ ఇంటి నిర్మాణాలు ఇదేవిధంగా ఉంటాయా అంటూ ప్రశ్నించారు. ప్రభుత్వం మారిందని పనులన్నీ నాణ్యతతో సవ్యంగా జరగాలని ఆదేశించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. పాత ఆస్పత్రిలో బాలింతలను పలకరించి శిశువులను ఎత్తుకుని ముద్దాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడారు. జగన్ 5 ఏళ్ల విధ్వంసం.. అమరావతి, పోలవరంలోనే కాదు, పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రి నూతన భవన నిర్మాణ పనుల్లోనూ కనిపిస్తోందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో భవన నిర్మాణ పనులు అస్తవ్యస్తంగా జరిగాయని మంత్రి నిమ్మల ఆరోపించారు. ప్రారంభానికి నోచుకోకుండానే స్లాబ్ నుంచి వర్షపు నీరు లీకేజీ, నీరు నిల్వ వంటి పరిస్థితులు కనిపిస్తున్నాయి అన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో వంద పడకల ఆసుపత్రిగా స్థాయి పెంచి కొత్త భవనానికి రూ. 12.60 కోట్లు మంజూరు చేయించినట్లు మంత్రి చెప్పారు. ఏడాది కాలంలో పూర్తి కావాల్సిన పనులు వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లు గడిచిన నేటికీ ప్రారంభం కాలేదు అన్నారు. పనుల పరిస్థితి పై మంత్రి రామానాయుడు ఫోన్ చేసి జిల్లా కలెక్టర్, ఆరోగ్య, వైద్యశాఖ కమిషనర్ దృష్టికి వివరాలను తీసుకెళ్లారు.

# ఇంద్రభవనంలా జగన్ ఇల్లు

## కంచె తొలగించడంతో ఆసక్తిగా చూస్తున్న జనం

అమరావతి,జూలై13(ప్రజా మంటలు):



అమరావతిలోని మాజీ సిఎం జగన్ ఇల్లు ఇప్పుడు టూరిస్ట్ స్పాట్‌గా మారింది. తెలంగాణలో ప్రగతి భవన్ ముందున్న ఇనుప కంచెను బద్దలు కొట్టినట్లు టిడిపి ప్రభుత్వం అటువైపు వెళ్లకుండా చేసిన అడ్డంకులను తొలగించింది. దీంతో ఇప్పుడు అంతా జగన్ ఇంటికి వెళ్లి సెల్ఫీలు తీసుకుంటున్నారు. ఒకప్పుడు అటు వైపు చూడాలంటే అనుమతి ఉండేది కాదు. పొరపాటున అక్కడికి వెళ్తే పోలీసులు లాఠీలు ఝులిపించి, తరిమేసేవారు. ఇప్పుడు ప్రభుత్వం మారింది. అక్కడి పరిస్థితీ మారింది. సాధారణ ప్రజలూ అక్కడికి వెళ్లగలుగుతున్నారు. జగన్ ఇన్నాళ్లు అనుభవించిన రాజభోగాలను నలుగురితో పంచుకుంటున్నారు. కొందరు యువకులు రీల్స్ తీసి మరీ.. 'హాయ్ ఫ్రెండ్ ఇదే జగనన్న ఇల్లు. భారీ ఇనుప కంచె లోపలే జగన్ క్యాంపు కార్యాలయం' అంటూ అక్కడున్న సౌకర్యాలను వివరిస్తూ విస్తుపోతున్నారు. మరికొందరు సెల్ఫీలు తీసుకుంటున్నారు. మొత్తానికి స్వేచ్ఛ దొరికిన పక్షిలా ప్రజలు ఆ ప్రాంతంలో కలియదిరుగుతున్నారు. అక్కడున్న రోడ్లు, మొక్కలు చూసి ఆశ్చర్యపోతున్నారు. రాష్ట్రం అంతా గుంతల రోడ్లు ఉంటే ఇక్కడ మాత్రం నునుపుగా ఉన్నాయని చెప్పుకొంటున్నారు. ఇటీవల ఈ మార్గంలోకి ప్రజలను అనుమతిస్తూ బారికేడ్లు తొలగించడంతో ఔత్సాహికులు తరలివస్తున్నారు. ఐదేళ్లలో ఎంతో మారిపోయిందని, మొక్కలు ఉండాల్సిన చోట గతంలో పేదల గుడిసెలు ఉండేవని గుర్తు చేసుకుంటున్నారు. ఇక్కడి వీధి దీపాలూ ప్రత్యేకమైనవే. ఇవన్నీ ఒక ఎత్తయితే.. ఆ ఇంటికి ఏర్పాటు చేసుకున్న ప్రహరీ మరో ఎత్తు. సిమెంటు గోడపై 30 అడుగుల ఎత్తున ఇనుప ప్రహరీని ఏర్పాటు చేశారు. నిర్బంధం నుంచి విముక్తి అయిన ఆ ప్రాంతం ఇప్పుడు సెల్ఫీలు, రీల్స్, వీడియోలతో టూరిస్ట్ స్పాట్ అయ్యింది.

# అమరావతిలో నూతన ఆధ్యాత్మిక ఒరవడి

**గోకుల క్షేత్ర నిర్మాణం ఆహ్వానించదగ్గ పరిణామం**

**మాజీ సిజెఐ జస్టిస్ ఎన్వి రమణ**

అమరావతి,జూలై13 (ప్రజా మంటలు):

అమరావతి నగరంలో నూతన ఆధ్యాత్మిక ఒరవడికి శ్రీకారం చుట్టటం శుభసంకేతమని సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ పేర్కొన్నారు. దేవాలయాల్లో కూడా రాజకీయాలు చొరబడి, ఆలయాలు నిర్మించకుండా చేసిన ప్రభుత్వాలను మనం చూశామన్నారు. దేవుడు ఉన్నాడు కాబట్టే ఎన్నో అవరాధాలు అధిగమించి గోకుల క్షేత్రం నిర్మాణానికి చంద్రబాబు సారధ్యంలో మార్గం సుగమమైందన్నారు. సమాజంలో ఆధ్యాత్మికతతో పాటు సంస్కృతి, ఆచార వ్యవహారాలను కాపాడటం ఎంతో ముఖ్యమన్నారు. ఇందులో ఇస్కాన్ సంస్థ ముందుండటంతో పాటు ఎంతోమందికి అన్నదానం కూడా చేస్తోందన్నారు. రానున్న రోజుల్లో అన్నా క్యాంటీన్లను సీఎం చంద్రబాబు ప్రభుత్వం తిరిగి పునరుద్ధరించడటం శుభపరిణామమని ఎన్వీ రమణ పేర్కొన్నారు. అక్షయపాత్ర ద్వారా గతంలో అన్న క్యాంటీన్లకు ఇస్కాన్ సంస్థ ఎంతో తోడ్పాటునిచ్చిందన్నారు. ఎవరూ అర్ధాకలితో ఉండకూడదనే లక్ష్యంతో ఇస్కాన్ సంస్థ ఎంతోమందికి అక్షయపాత్ర ద్వారా అన్నదానం చేస్తోందన్నారు. అమరావతి నగరంలో నూతన ఆధ్యాత్మిక ఒరవడికి శ్రీకారం చుట్టటం శుభసంకేతమన్నారు. దేవాలయాల్లో కూడా రాజకీయాలు చొరబడి, ఆలయాలు నిర్మించకుండా చేసిన ప్రభుత్వాలను మనం చూశామని పేర్కొన్నారు. దేవుడు ఉన్నాడు కాబట్టే ఎన్నో అవరాధాలు అధిగమించి గోకుల క్షేత్రం నిర్మాణానికి చంద్రబాబు సారధ్యంలో మార్గం సుగమమైందని ఎన్వీ రమణ అన్నారు. సమాజంలో ఆధ్యాత్మికతతో పాటు సంస్కృతి, ఆచార వ్యవహారాలను కాపాడటం ఎంతో ముఖ్యమని ఎన్వీ రమణ పేర్కొన్నారు. అక్షయపాత్ర ద్వారా గతంలో అన్న క్యాంటీన్లకు ఇస్కాన్ సంస్థ ఎంతో తోడ్పాటునిచ్చిందన్నారు. ఎవరూ అర్ధాకలితో ఉండకూడదనే లక్ష్యంతో ఇస్కాన్ సంస్థ ఎంతోమందికి అక్షయపాత్ర ద్వారా అన్నదానం చేస్తోందని ఎన్వీ రమణ పేర్కొన్నారు.

## ప్రజా సమస్యలపై లోకేవ్ తక్షణ స్పందన

**మదనపల్లె అధ్యాపకులకు నియామక ఉత్తర్వులు**

అమరావతి,జూలై13(ప్రజా మంటలు):

మదనపల్లె బీటీ డిగ్రీ కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బందిని గత వైకాపా ప్రభుత్వం ఇబ్బందుల పాల్జేసిందని మంత్రి నారా లోకేశ్ విమర్శించారు. 23 నెలలుగా వారికి న్యాయబద్ధంగా అందాల్సిన నియామక ఉత్తర్వులు, జీతాలు ఇవ్వకుండా మానసిక వేదనకు గురి చేశారని మండిపడ్డారు. ఇదే విషయాన్ని ప్రజాదర్బార్‌లో తన దృష్టికి తీసుకొచ్చారని తెలిపారు. దీంతో కళాశాల విద్యా కమిషనర్ పోలా భాస్కర్‌కు సమస్య పరిష్కరించాలని సూచించినట్లు చెప్పారు. ఆయన ఆదేశాలతో ప్రిన్సిపల్ ఆగమేఘాలపై 32 మందికి నియామక ఉత్తర్వులు అందజేశారని పేర్కొన్నారు. దూర ప్రాంతాల నుంచి వ్యయప్రయాసలతో వచ్చి తనను కలవాల్సిన అవసరం లేదని లోకేశ్ చెప్పారు. ప్రజల సమస్యలు పూర్తి వివరాలతో తన వ్యక్తిగత మెయిల్ ఐడీకి పంపించాలని సూచించారు. సమస్యలు పరిష్కరించే బాధ్యత తాను తీసుకుంటానని స్పష్టం చేశారు.

# సినీ నటులపై వ్యక్తిగత దాడి

**అసహ్యంగా విమర్శలతో ప్రసారాలు**

**ఐటు యూ ట్యూబ్ ఛానెళ్లను మూసేయించిన' మా '**

హైదరాబాద్,జూలై13 (ప్రజా మంటలు):

నటులు, వారి కుటుంబ సభ్యులే లక్ష్యంగా వ్యక్తిగత విమర్శలు, అసత్య వార్తలను పోస్ట్ చేస్తున్న ఐదు యూట్యూబ్ ఛానళ్లను రద్దు చేయించినట్లు మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ మా తెలిపింది. ఇది ఆరంభం మాత్రమేనని, భవిష్యత్‌లో ఇలాంటి ఛానళ్లపై చర్యలు కొనసాగుతాయని ఎక్స్‌వేదికగా పోస్ట్ చేసింది. జస్ట్ వాచ్ బీబీసీ, ట్రోల్స్ రాజా, బచినా లలిత్, హైదరాబాద్ కుర్రాడు, ఎక్స్‌వైజెడ్ఎడిట్007 యూట్యూబ్ ఛానళ్లు రద్దు చేసిన జాబితాలో ఉన్నాయి. హీరోహీరోయిన్లను విమర్శిస్తూ చేసిన వీడియోలను, కామెంట్లను 48గంటల్లో తొలగించాలంటూ డిజిటల్ కంటెంట్ క్రియేటర్స్‌కు 'మా' అధ్యక్షుడు మంచు విష్ణు ఇటీవల విజ్ఞప్తి చేశారు. ట్రోలింగ్ వీడియోలను డిలీట్ చేయకపోతే తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇటీవల ఓ తండ్రి–కుమార్తెపై అసభ్యకర వ్యాఖ్యలు చేస్తూ వీడియో పోస్ట్ చేసిన యూట్యూబర్లపై విష్ణు మండిపడ్డారు. మహిళలపై అసభ్యకర పోస్టులు పెడితే ఊరుకోబోమన్నారు. ఈ మేరకు ఆయన ఓ వీడియోను విడుదల చేశారు. 'ట్రోలింగ్ వీడియోలు చేసే వారికి, అసభ్యకరమైన వీడియోలు చేసే వారికి ఒక 48 గంటలు మాత్రమే సమయం ఇస్తున్నా. దయచేసి అలాంటి వీడియోలన్నీ తక్షణమే తొలగించండి.

# ఇక ఆ ఇద్దరినీ ప్రజలు ఆదరించడం కష్టమే

## మరో ఐదేళ్ల తరవాత పరిస్థితి ఇప్పటే చెప్పలేం

## ఏ కూటమిలోనూ లేకపోవడంతో రాజకీయంగా దెబ్బ



హైదరాబాద్, (ప్రజా మంటలు): రెంటికి చెడ్డ రేవడి అంటారు...అంటే ఎటూ కాకుండా పోవడం అన్న సామెత. ఇప్పుడు తెలుగు రాష్ట్రాలను ఒకప్పుడు నిరంకుశంగా ఏలిన జగన్, కెసిఆర్‌ల పరిస్థితి ఇలాగే ఉంది. అటు అధికారం లేక, ఇటు విపక్షంగా రాణించలేక, మిగా విపక్షాలతో కలవలేక విసిరి వేయబడ్డారు. ఎందుకు కొరగాకుండా పోయారు. ఇప్పుడున్న వీరి చరిత్ర చూస్తే మరోమారు వీరికి ప్రజలు అధికారం కట్టబెడతారన్న నమ్మకం మాత్రం లేదు. జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పాలనుకుని నానా హడావిడి చేసిన కెసిఆర్ ఇప్పుడు ఒంటరి అయ్యాడనే చెప్పాలి. విపక్ష పార్టీలు కూడా కెసిఆర్‌తో కలవాలని కానీ లేదా కలుపుకోవాలని కూడా కోరుకోవడం లేదు. ఈ కోవలోజగన్ కూడా ఉన్నారు. బిఆర్ఎస్ ఏర్పాటు తరవాత అడపాదడపా మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో మాత్రం కెసిఆర్ కొంత హడావిడి చేశారు. కెసిఆర్ గతంలో కలసి చర్చించిన విపక్ష నేతలంతా ఇప్పుడు కెసిఆర్ వైపు చూడడం లేదు. వారంతా కాంగ్రెస్‌కు దగ్గరగా కూటమిలో ఉన్నారు. అలా కొందరు అధికార బిజెపికి దగ్గరగా కూడా వున్నారు. ఇలా అంతా కెసిఆర్÷--ను, జగన్‌లను దూరం పెట్టారు. నితీశ్ కుమార్ వ్యవూహాత్మకంగా బిజెపికి దగ్గరయి ఎన్‌డిఎలో భాగస్వామి అయ్యారు. జగన్, కెసిఆర్‌లను బిజెపి కోవర్టులుగా మిగతా పార్టీల నేతలు భావిస్తున్నారు. అందుకే బిజెపికి వ్యతిరేక కూటమిలో వీరికి స్థానం దక్కలేదు. ఈ క్రమంలో జాతీయ పార్టీని ఏర్పాటు చేసి జాతీయ రాజకీయాల్లో క్రియాశీల పాత్ర పోషించాలనుకున్న ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారం పోవడంతో పాటు, ఉన్న నేతలంతా జారుకోవడంతో ఇప్పుడు తెలంగాణ రాజకీయాలకు కూడా పరిమితం కాక తప్పడం లేదు. తన నాయకత్వం కోసం దేశమంతా ఎదురుచూస్తోందని తెలంగాణ ప్రజలను నమ్మించే ప్రయత్నాల ను గతంలో ముమ్మరం చేశారు. రైతులు, రైతు నాయకుల పేరిట ఆ మధ్య ఉత్తరాదికి చెందిన కొంతమందిని సొంత ఖర్చులతో రప్పించుకొని అతిథి మర్యాదలు చేసి వారంతా తన నాయకత్వాన్ని కోరుకుంటు న్నారని ప్రకటించారు. కాలం చెల్లిన కొందరు నేతలు వచ్చి కెసిఆర్‌ను కలిశారు. ఇప్పుడిదంతా చూస్తుంటే కెసిఆర్ భావి ప్రధాని కాబోతున్నారన్న హడావిడి చేశారు. కానీ ఇప్పుడు సీన్ రివర్స్ అయ్యింది. కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి కుమారస్వామి, గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి శంకర్ సిన్హ్ వాఘేలా లాంటి వారు కూడా తెలంగాణకు వచ్చి వెళ్లారు. కర్ణాటకలో కుమారస్వామికి బలం లేదని మొన్నటి ఎన్నికల్లో ప్రజలు తేల్చేశారు. రెండు దశాబ్దాల క్రితం గుజరాత్ ముఖ్యమంత్రిగా కొద్దికాలం పనిచేసిన శంకర్ సిన్హ్ వాఘేలాను ఆ రాష్ట్ర ప్రజలే మరచిపోయి ఉంటారు. ఇలాంటి వారందరినీ పోగేసి జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పాలనుకుంటున్న కేసీఆర్‌ను చూసి బిఆర్ఎస్ నేతలు కెసిఆర్‌ను భావి ప్రధాని అంటూ పొగిడారు. కేసీఆర్ నాయకత్వాన్ని అంగీకరించి ,ఆయన నాయకత్వంలో ప్రతిపక్షాలను ఏకం చేయడానికి జరిగిన ప్రయత్నాలు బెడిసి కొట్టాయి. తాను జాతీయ రాజకీయాల్లోకి వెళుతున్నానని, త్వరలోనే కేంద్రంలో మన ప్రభుత్వం ఏర్పడుతుందని పలుబహిరంగ సభలో కేసీఆర్ చెప్పుకొచ్చారు. కెసిఆర్ దేశానికి ప్రధానమంత్రి ఎందుకు కాకూడదని బిఆర్ఎస్ నేతలు గట్టిగా నమ్మారు. భావి ప్రధాని అంటూ డబ్బాలు కొట్టారు. మునుగోడు ఉప ఎన్నికతో అప్పటికి కమ్యూనిస్టులు దగ్గరయ్యారు. అయితే వారిదీ కంచం,మంచం పొత్తు లాంటిదే. కెసిఆర్ రంగు తెలియడంతో వారు కూడా జారుకున్నారు. అయితే ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమంటే.. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా జాతీయ స్థాయిలో కూడా కమ్యూ నిస్టులు పూర్తిగా బలహీనపడ్డారు. బెంగాల్లో కూడా ఎక్కడా పెద్దగా ప్రభావం లేదు. ఒకప్పుడు కమ్యూనిస్టులకు పెట్టని కోటగా ఉన్న పశ్చిమబెంగాల్లో ఇప్పుడు ఆ పార్టీ ఉనికి ప్రశ్నార్థకంగా మారింది. తెలంగాణ ఏర్పడిన తర్వాత ఈ తొమ్మిదేళ్లలో కేసీఆర్‌కు ఎంతో మంది ఆప్తులను, ఉద్యమ నేతలను దూరం పెట్టారు. ఇదే క్రమంలో ఇప్పటివరకు తాను దూరం పెట్టిన కమ్యూనిస్టులను మునుగోడు కోసం అక్కున చేర్చుకున్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీతో పోల్చితే ప్రతిపక్షాలన్నీ ఆర్థికంగా బలహీనంగా ఉన్నాయి. ఉచిత విద్యుత్, ఉచిత మంచినీరు వంటి నినాదాలతో దేశ ప్రజలు అందరినీ తన వైపు తిప్పుకో గలనని కేసీఆర్ నమ్మారు. అందుకే అబ్ కీ బార్ కిసాన్ సర్కార్ అన్న నినాదం లేవనెత్తారు. దేశవ్యాప్తంగా రైతులకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తామని తాను చేసిన ప్రకటనకు విశేష స్పందన వచ్చిందని ప్రచారం చేయించుకున్నారు. మొత్తంగా మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి వ్యతిరకేంగా కాంగ్రెస్ కూటమిని బలోపేతం చేయడంలో అన్ని పార్టీలు కలిసి పోయాయి. కొందరు బిజెపితోనే ఉండిపోయారు. ఈ రెండు కూటములను కాదని ఉన్న కెసిఆర్, జగన్ నష్టపోయారు. తెలంగాణ సెంటిమెంట్‌తో ప్రజలను నమ్మించ వచ్చని అనుకున్నారు. గత ఎన్నికల్లో తెలంగాణ సెంటిమెంట్‌తో పాటు తెలంగాణ తెచ్చిన నాయకుడిగా కెసిఆర్ మంచి ఇమేజ్‌తో అధికారంలోకి వచ్చారు. కానీ ఇప్పుడు 2018 నాటి పరిస్థితి ఏ మాత్రం లేదు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో సెంటిమెంట్ ఇక ఏ మాత్రం పనికిరాదని కెసిఆర్ గ్రహించలేక పోయారు. టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి తొమ్మిదేళ్ళు అయినా తెలంగాణ ప్రజల ఆకాంక్షలు పెద్దగా నేరవేరటం లేదనే అభిప్రాయం చాలా మందిలో బలపడింది. అందుకే కెసిఆర్‌ను ఓడించారు. అందుకే విపక్ష కాంగ్రెస్ గతంలోఎన్నడూలేని రీతిలో సాగునీటి ప్రాజెక్టుల రీడిజైనింగ్ పేరుతో భారీ ఎత్తున అవినీతి జగిందని విమర్శలు చేసింది. మిషన్ కాకతీయ కూడా అక్రమాల పుట్టగా మారిందని తీవ్రమైన ఆరోపణలు గుప్పించింది. తెలంగాణ ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్ తన వ్యూహాన్ని మార్చి ప్రచారం చేసింది. ఇవన్నీ పనిచేశాయి. కెసిఆర్ కిందపడక తప్పలేదు. ఎపిలోనూ జగన్ స్వయంకృతంతో దెబ్బతిన్నారు. ఈ ఇద్దరూ రాజకీయంగా కోలుకోవడం ఇప్పుడు కష్టమనే చెప్పాలి.



# నేనున్నాను.. నేను వింటాను ప్రజల కోసం జగన్ ఆరాటం

## ప్రజాదర్బార్ నిర్వహించే యోచన

అమరావతి,జూలై13 (ప్రజా మంటలు): ఎపి మాజీ సిఎం మారోమారు ప్రజలతో మమేకం కావాలని చూస్తున్నారు. గతంలో పాదయాత్రతో నేనున్నాను...నేను విన్నాను అని నమ్మబలికి నట్టేట ముంచినందుకు ..ప్రజలు తగిన గుణపాఠం చెప్పారు. మీరు వినలేదని గుర్తించామని ప్రజలు చెప్పారు. పక్కనే ఉన్న అమరావతి రైతులు ఐదేళ్లుగా ఆందోళనలు చేసినా ఏ ఒక్కనాడూ పలకిరించిన పాపాన పోలేదు. రాష్ట్రంలో రాఓస రాజ్యం నడిపిస్తూ దోపిడీలు చేస్తున్నా మిన్నాకున్నారు. ఈ క్రమంలో అధికారం పోవడంతో జ్ఞానోదయం అయిన జగన్ ఇప్పుడు మళ్లీ ప్రజా దర్బార్‌లతో ప్రజలకు చేరువ కావాలని చూస్తున్నారు.ప్రజలతో మమేకం అయ్యేందుకు సిద్ధమవుతున్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి తర్వాత పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలతో సమావేశమైన ఆయన పార్టీ ఓటమి సంబంధించి నేతలకు భరోసాను కల్పించే ప్రయత్నం చేశారు. ప్రజలకు మంచి చేశామని, కానీ ఎందుకో ఓడిపోయామంటూ వెల్లడించారు. ప్రజల్లో ఉంటూ ప్రజలకు మంచి చేసే ప్రయత్నం చేయడం ద్వారా మళ్ళీ అధికారాన్ని దక్కించుకుంటామన్న భరోసాను కల్పించారు. ఆ తర్వాత పులివెందులలోనూ జగన్ పర్యటించారు. ఈ క్రమంలోనే టిడిపి నాయకులు దాడిలో తీవ్రంగా గాయపడిన కార్యకర్తలను జగన్ పరామర్శించారు. అనంతరం పులివెందులలో ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు.ఇదే క్రమంలో ఈ నెల 15 నుంచి తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయం లో ప్రజా దర్బార్ నిర్వహించేందుకు జగన్ సిద్ధమవుతున్నట్లు ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఇందుకోసం పార్టీ నాయకులకు జోరుగా ఏర్పాటు చేస్తున్నట్లు చెబుతున్నారు. మొన్నటి వరకు తాడేపల్లి చుట్టూ ముళ్ల కంచెలను నిర్మించారు. ఎవరు కూడా చూడడానికి కూడా రాకుండా చేసుకున్నారు. అధికారం పోవడంతో ఇక ప్రజల అవసరం తెలిసి వచ్చినట్లు ఉంది. ప్రతిరోజు ప్రజలను కలిసేందుకు జగన్ క్యాంపు కార్యాలయంలో ప్రత్యేకమైన ఏర్పాట్లను చేయించారు. దీనికి ప్రజాదర్బార్ అని పేరును పెట్టబోతున్నట్లు చెబుతున్నారు. ఈ ప్రజా దర్బార్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా వచ్చే పార్టీ నాయకులు కార్యకర్తలతో మాట్లాడటంతో పాటు వారి నుంచి వినతులను స్వీకరించనున్నారు. అదే సమయంలో తెలుగుదేశం పార్టీ నుంచి తీవ్ర స్థాయిలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారి నుంచి కూడా ఈ సందర్భంగా వినతులను ఆయన స్వీకరించనున్నారు. వారికి పార్టీ పరంగా అవసరమైన సహకారాన్ని అందించనున్నారు. న్యాయపరమైన, ఆర్థిక పరమైన సహకారాన్ని అందించేందుకు అనుగుణంగా చర్యలు తీసుకునేలా ప్రజాదర్బార్ లో జగన్ హామీ ఇవ్వనున్నారు. ఈ ప్రజా దర్బార్ కు కొంత సమయాన్ని జగన్మోహన్ రెడ్డి కేటాయించనున్నట్టు తెలుస్తోంది. ఇందుకోసం పార్టీ కీలక నేతలు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రజా దర్బార్ నిర్వహణకు సంబంధించిన ఎంత సమయం కేటాయించాలి, ప్రతిరోజు ఎంత మందికి అవకాశం కల్పించాలని అనే దానిపై పార్టీ నాయకులు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెబుతున్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి తర్వాత కూడా జగన్ ను కలిసేందుకు వస్తున్న నేతలకు ఆయన దర్శన భాగ్యం కలగడం లేదన్న ఆవేదన ఆ పార్టీ నేతల్లో వ్యక్తం అవుతోంది. సీఎంగా ఉన్నప్పుడు ఎలాగో కలిసే అవకాశం కల్పించలేదని, ఇప్పుడు కలిసేందుకు వస్తున్న వెళ్లనీయడం లేదంటూ పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో ఓ రకంగా ప్రజలకు మళ్లీ దగ్గర కావడంమినహా మరోమార్గం లేదని గుర్తించినట్లు ఉంది.

# తెలంగాణ పట్ల వివక్షను మానండి

- విమర్శలు మాని రాష్ట్రం కోసంపాటుపడండి
- బడ్జెట్‌లో కేటాయింపులు పెంచేలా చేయండి

-బిజెపి నేతలకు వేణుగోపాలాచారి సూచన



హైదరాబాద్, (ప్రజా మంటలు): బిజెపి నేతలు ఇక్కడి పాలనపై విమర్శలు మాని కేంద్రం నుంచి సాయం అందించే పనులు చేయాలని కేంద్రమాజీ మంత్రి, కాంగ్రెస్ నేత డాక్టర్ ఎస్. వేణుగోపాలాచారి అన్నారు. రాజకీయాలకు ఇది సమయం కాదని బిజెపి నేతలు గుర్తించాలని అన్నారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, పథకాల గురించి వారు పోరాడితే మంచిదని అన్నారు. ఇద్దరు కేంద్రమంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డిలో దీనిపై దృష్టి పెట్టాలని అన్నారు. కేంద్రం నుంచి తెలంగాణకు రావాల్సిన నిధులపై స్పష్టమైన హామీని ఇవ్వడం ద్వారా ప్రజల్లో పేరు సంపాదించుకోవాలని అన్నారు. బడ్జెట్‌లో అనేక విషయాల్లో తెలంగాణకు నిధుల కేటాయింపు పెట్టాల్సి ఉందన్నారు. ఖాజీపేట రైల్ కోచ్ ఫ్యాక్టరీ,ఐటిఐఆర్ బయ్యారం ఉక్కు తదితర హామీల విషయంలో కేంద్రం మాట తప్పిందని అన్నారు. కేంద్రం నీతి ఆయోగ్ ఏర్పాటు చేసినప్పుడు చేసిన ప్రకటనలకు తాజాగా అనుసరిస్తున్న విధానాలకు పొంతన లేకుండా ఉందన్నారు. ఇప్పటికే సిఎం, మంత్రులు ఢిల్లీలో ప్రధానిని, కేంద్రమంత్రులను కలిసి వినతిపత్రాలు ఇచ్చారని అన్నారు. అవన్నీ సాధించాలని సూచించారు. నిధుల విడుదలలో తెలుగు రాష్ట్రాలకు అన్యాయం జరుగుతోందన్నారు. బిజెపి ఎంపిలు కూడా తప్పుదోవ పట్టించడం తగదన్నారు. రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యమని వారు గుర్తించాలన్నారు. జీఎస్టీ బకాయిలు సహా రాష్ట్రానికి రావాల్సిన నిధులు సత్వరమే విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కేంద్రం తెలంగాణపై చిన్నచూపు చూస్తోందని విమర్శించారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులను ఇప్పటికైనా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆర్థిక సంఘం బకాయిలు, గ్రామీణాభివృద్ధి నిధులు తక్షణమే విడుదల చేయాలని ఆయన కేంద్రాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రాలకు కేంద్రం సహకరిస్తేనే దేశం అభివృద్ధి చెందుతుందని సూచించారు. బడ్జెట్‌లో ఏ మేరకు సాయం చేస్తారో చూస్తామని అన్నారు.

# ఘనంగా ముగిసిన సౌందర్యలహరి పురాణ ప్రవచనం కార్యక్రమం

## అంగరంగ వైభవంగా రుద్ర సహిత సౌందర్యలహరి హెూమం, పూర్ణాహుతి

జగిత్యాల జులై 13(ప్రజా మంటలు ) వారాహి నవ రాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం గీతా భవన్ లో జరుగుతున్న సౌందర్య లహరి ప్రవచనం శనివారం ముగిసింది. ప్రముఖ పౌరాణిక వేద పండితులు, ప్షౌరానిక బ్రహ్మ బిరుదాంకితు లు, సభా పతి బ్రహ్మశ్రీ తిగుల్ల విశు శర్మ చే గత వారం రోజులుగా జరుగుతున్న సౌందర్య లహరి ప్రవచనం , శనివారం ముగిసింది. విశ్వు శర్మ దేవీ సౌందర్యం గురించిన వర్ణనలు ఆకట్టుకున్నాయి.ఉదయం రుద్ర సహిత సౌందర్య లహరి హెూమము, పూర్ణాహుతి, దేవతో ద్వాసన, అవబృత స్నానం,మహదాశీర్వచనం, ప్రసాద వితరణ,తో కార్యక్రమము ముగిసింది.ఈ నాటి కార్యక్రమంలో నిర్వహకులు గంప రజని, నార్ల రజని, పాత రాధ లను భక్తులు ఘనంగా సన్మానించారు.ఈ నాటి కార్యక్రమంలో గీతా భవన్ కార్య దర్శి పాంపట్టి రవీందర్,సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం, భక్తులు, మాతలు పాల్గొన్నారు.





# ఆరు నెలల బాలుడిని కిడ్నాప్

ఇద్దరు మహిళలతో పాటు సహకరించిన వ్యక్తి అరెస్ట్

హైదరాబాద్, (ప్రజా మంటలు): ఆరు నెలల బాలుడిని కిడ్నాప్ చేసిన ఇద్దరు మహిళలు, వారికి సహకరించిన మరో వ్యక్తిని మీర్‌చౌక్ పోలీసులు అరెస్టు చేశారు. డిసిపి స్నేహమెహ్రా శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. సంఘారెడ్డి, పటాన్‌చెరువుకు చెందిన నస్రీన్ బేగం, నూర్జహాన్ బేగం, మహ్మద్ ఆదిల్ కలిసి నేరాలు చేస్తున్నారు. ప్రధాన నిందితురాలు నస్రీన్ బేగం మిగతా ఇద్దరిని పిల్లలను కిడ్నాప్ చేయాలని, తాను షెల్టర్ ఇస్తానని చెప్పింది. ఈ క్రమంలోనే భార్య, భర్త నూర్జహాన్, ఆదిల్ ఈ నెల 9వ తేదీన ఎపిలోని నెల్లూరు జిల్లాలోని బారాసాహెబ్ దర్గాను సందర్శించారు. అక్కడ నుంచి హైదరాబాద్‌కు బస్సులో వస్తుండగా నెల్లూరుకు చెందిన హబీబ్ ఉన్నీసా పరిచయం అయింది. ఆమెకు హైదరాబాద్‌లో నర్సు ఉద్యోగం ఇప్పిస్తామని ఇద్దరు చెప్పారు. వీరి మాటలు నమ్మిన బాధితురాలిని హైదరాబాద్‌కు వచ్చిన తర్వాత ఎంజిబిఎస్ వద్ద ఉన్న సులబ్ కాంప్లెక్స్ వద్ద ఫ్రెష్అప్ కామ్మని లోపలికి పంపించి, ఆమె ఆరు నెలల కుమారుడిని పట్టుకున్నారు. బాధితురాలు లోపలికి వెళ్లి వచ్చే సరికి భార్యభర్త తన కుమారుడిని తీసుకుని పారిపోయారు. వెంటనే బాధితురాలు మీర్‌చౌక్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు బాలుడి ఆచూకీ తెలుసుకునేందుకు ప్రత్యేక టీములను ఏర్పాటు చేశారు. దర్యాప్తు చేసిన టీములు బాలుడిని పట్టుకుని సురక్షితంగా తల్లివద్దకు చేర్చారు. ఎస్సై అరుణోదయ్ ఆధ్వర్యంలో కేసు దర్యాప్తు చేశారు. ముగ్గురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

# ఆరు నెలల పాలన అధ్వాన్నం

## ఆరు గ్యారెంటీల అమలులో విఫలం

## కాంగ్రెస్ పాలనపై రఘునందన్ ఫైర్

హైదరాబాద్, (ప్రజా మంటలు): తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు నెలల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా మెదక్ బిజెపి ఎంపీ రఘునందన్ రావు సోషల్ మీడియాలో విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాడానికి గుప్పించిన ఆరు గ్యారంటీలు, ప్రజాపాలనలో తీసుకున్న దరఖాస్తుల అమలు గురించి ప్రశ్నించారు.తన సోషల్ మీడియా పోస్ట్ లో రఘునందన్ రావు 'ఇవి గుర్తున్నాయా ఎవరికైనా?? రాష్ట్ర ప్రజలు లైనులో నిలబడి ఫామ్ నింపి ఆరు నెలలు అయింది. కానీ ఆరు గ్యారంటీలు మాత్రం అమలుకాలే!! పార్టీ ఫిరాయింపుల మీద ఉన్న శ్రద్ధ ఇచ్చిన హామీల మీద లేకపాయే!! ఇదేనా తెలంగాణలో ప్రజా పాలన అంటే??' అంటూ నిలదీశారు. ఇదిలావుండగా బిఆర్ఎస్ పార్టీ తరఫున గెలిచిన ఎంఎల్ఏలు, ఎంఎల్సీలు ఒక్కొక్కరిగా కాంగ్రెస్ లోకి జంప్ అవుతున్నారు. అలా పార్టీ మారడం ఆగడం లేదని అన్నారు.



EDITED, PRINTED AND PUBLISHED BY CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TEL-TEL01938. FILE NO.1349985 PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com